
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:248 హైదరాబాద్, మంగళవారం, 8 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## భూ వివాదంపై భేటీ..
## డిప్యూటీ సీఎం భట్టి కీలక ఆదేశాలు

హైదరాబాద్ : కొన్ని రోజులుగా హాట్ టాపిక్ అయిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి(భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు.

అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది.

ఇలా ఉండగా, మీటింగ్ ముగిసిన వెంటనే తెలంగాణ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్సియు(%ఎజఖ%) విద్యార్థులపై నమోదైన కేసులు ఉపసంహరణ చేయండిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారుల్ని ఆదేశించారు.




సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. దీనికి సంబంధించి పోలీసులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. హెచ్సియు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇలా ఉండగా, తమ డిమాండ్లు నెరవేర్చలేదన్న కారణంతో విద్యార్థుల %జీూజ% భేటీకి దూరంగా ఉంది.

## తెలంగాణ యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం
### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ)లో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం యూనివర్సిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని... మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ లో

శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారన్నారు. పరిశ్రమలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ... కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే



అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోర్సు పూర్తయ్యే నాటికి అభ్యర్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, స్కిల్ యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, ఓఎస్డీ చమన్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

## ఎండీకి నోటీసులు.. మోగనున్న సమ్మె సైరన్

హైదరాబాద్, ఏప్రిల్ 07: ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తోపాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీసులు అందజేశారు.

ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే



లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు పీఆర్సీ లేదు.. ఇటు జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు.

ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు.

ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.



## మార్కెట్లకు 'బ్లాక్ మండే'..
## ఆ నలుగురి నష్టం రూ.85వేల కోట్లు

ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం కుదేలయ్యాయి. సెకన్ల వ్యవధిలో మార్కెట్లో (రూ.లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఈ ప్రభావం దేశీయ కుబేరులపైనా తీవ్రంగానే పడింది. టాప్-4 కుబేరుల సంపద ఈ ఒక్కరోజే 10 బిలియన్ డాలర్లకు పైగా (భారత కరెన్సీలో దాదాపు రూ.85వేల కోట్లు) కరిగిపోయింది. ఈ మేరకు ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ జాబితా గణాంకాలు వెల్లడించాయి.

అపర కుబేరుడు ముకేశ్ అంబానీ (కి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ( కంపెనీ షేర్లు నేటి ట్రేడింగ్‌లో భారీగా పతనమయ్యాయి. నిఫ్టీలో ఈ కంపెనీ షేరు విలువ దాదాపు 3.5శాతం కుంగింది. ఇంట్రాడేలో 7.4 శాతం నష్టంతో 52 వారాల కనిష్ఠాన్ని తాకింది. దీంతో అంబానీ వ్యక్తిగత నికర సంపద ఏకంగా 3.6 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.30వేల కోట్లు) తగ్గి 87.7 బిలియన్ డాలర్లకు చేరింది.

అదానీ గ్రూప్ (నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా 5శాతం మేర నష్టపోయాయి. దీంతో ఈ సంస్థ అధినేత గౌతమ్ అదానీ నికర సంపదలో 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.25వేల కోట్లు) ఆవిరయ్యాయి. ప్రస్తుతం ఆయన మొత్తం ఆస్తుల విలువ 57.3 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు ఫోర్బ్స్ పేర్కొంది.

ఓపీ జిందాల్ గ్రూప్ అధినేత్రి సావిత్రి జిందాల్ నికర సంపద సోమవారం 2.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.18వేల కోట్లు) మేర కుంగి 33.9 బిలియన్ డాలర్లకు చేరింది. నేటి ట్రేడింగ్‌లో జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ షేర్లు దాదాపు 7శాతం పతనమయ్యాయి.

ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో ఐటీ షేర్లు భారీగా కుదేలయ్యాయి. దిగ్గజ సంస్థ హెచ్‌సీహెల్ టెక్నాలజీస్ షేరు విలువ 3.3శాతానికి పైగా కుంగింది. దీంతో ఈ కంపెనీ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ వ్యక్తిగత నికర సంపద 1.5 బిలియన్ డాలర్లు (రూ.12వేల కోట్లు) తగ్గి 30.9 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది.

## అంగరంగ వైభవంగా కోదండరాముని పట్టాభిషేకం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 7: భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. నిన్న (ఆదివారం) భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ (హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు గవర్నర్.

పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటాన్ని ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారామాచంద్ర భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. ఈరోజు రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల



వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు ఈరోజు (సోమవారం) ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్ రెడ్డి (శంకర్ నాయక్ నెల్లికంటి సత్యం మల్కా కొమురయ్య అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది. టారీఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది. నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు. న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు. ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్‌లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు. రియాల్ పతనం వల్ల ఇరాన్‌లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

# పిఠాపురంలో కూటమి కుమ్ములాటలు

కాకినాడ, ఏప్రిల్ 7

పిఠాపురం కూటమి పార్టీల్లో ఏం జరుగుతోంది? డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ నియోజకవర్గంలో టీడీపీ పట్టు తప్పుతోందా? అక్కడ సోలో పవర్గా ఎదగడానికి జనసేన స్కెచ్ గీస్తోందా? అంటే పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయి.. పవన్ కోసం టీడీపీ నేత వర్మ 2024 ఎన్నికల్లో తన సీటు త్యాగం చేసారు. ఆ సమయంలోనే ఎమ్మెల్సీ సీటు పైన హామీ దక్కింది. అయితే, పది నెలలు పూర్తయినా ఎమ్మెల్సీగా అవకాశం రాలేదు. ఇక జనసేన సభలో నాగబాబు చేసిన కామెంట్స్ వర్మ మద్దతు దారులు, టీడీపీ శ్రేణులకు ఆగ్రహం తెప్పించాయి..పిఠాపురంలో వర్మకు చెక్ పెడుతున్నారా? నాగబాబు ఎమ్మెల్సీ హోదాలో పిఠాపురంలో ఎంట్రీ ఇచ్చి హడావుడి చేస్తుండటంతో టీడీపీ కేడర్లో ఈ సందేహం మొదలైంది. నాగబాబు పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు. పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు ప్రాధాన్యత లేకుండా జనసేన నేతలు వ్యవహరిస్తున్న తీరు వర్మ టీడీపీ కేడర్ కు నచ్చటం లేదంట. దీంతో, పార్టీకి అనుకూలంగా కాకుండా జై వర్మ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. నాగబాబు పర్యటన సమయంలో వర్మ మద్దతు దారుల నినాదాలకు కౌంటర్గా జనసేన కేడర్ జై జనసేన అంటూ నినాదాలు చేసారు. పిఠాపురం కేంద్రంగా రోజు రోజుకీ ముదురుతున్న ఈ వివాదం ఇప్పుడు రెండు పార్టీల శ్రేణులకు అంతు పట్టకుండా తయారైందంట. ఇటీవల పిఠాపురంలో జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీ శ్రేణుల మధ్య గ్యాప్ మరింత పెరిగింది. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వటం.. మంత్రిగానూ ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయించటం టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పిస్తోంది. పిఠాపురంలో పవన్ గెలుపులో వర్మ కీలక పాత్ర పోషించారు. ఎన్నికల తరువాత క్రమేణా వర్మ ? జనసేన శ్రేణుల మధ్య గ్యాప్ పెరుగుతోంది. స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు ఎవరైనా పవన్ విజయం వెనుక ఉన్నామని భ్రమ పడితే అది వారి ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల పైన టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఇటీవల పిఠాపురం జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్‌తో టీడీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు. వర్మకు ప్రాధాన్యత ఇవ్వకపోవటంపైన నిలదీసిన కార్యకర్తలు.. వర్మ చెబితేనే పవన్‌కు ఓటు వేసామని తేల్చి చెప్పారు. ఆ క్రమంలో వర్మ ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటూ స్థానికులు కోరుతున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఎమ్మెల్సీ హోదాలో నాగబాబు రెండు రోజుల పాటు పిఠాపురంలో పర్యటనకు వచ్చారు. నియోజకవర్గం పెత్తనం తన సోదరుడు చేతిలో పెట్టేలా పవన్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఇక నుంచి పిఠాపురం బాధ్యతలు నాగబాబు చూస్తారని జనసేన వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఆ సెగ్మెంట్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలను నాగబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. త్వరలోనే నాగబాబు మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. నాగబాబు ఎంట్రీతో నియోజకవర్గంలో రెండు పార్టీల కేడర్ మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపించింది. జనసైనికులు పార్టీ నినాదాలతో హోరెత్తిస్తే, టీడీపీ శ్రేణులు వర్మ అనుకూల నినాదాలతో మోత మోగిస్తున్నాయి. ఆ క్రమంలో పిఠాపురం కేంద్రంగా వర్మ లక్ష్యంగా చోటు చేసుకునే రాజకీయంగా పై ఉత్కంఠ కొనసాగుతోంది.

టీడీపీ నేతలపై కేసులు

అలజడి జరిగింది నాగబాబు పర్యటనలోనే అయినా, టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది మాత్రం ఆయన కాదు. అయితే ఫిర్యాదు చేసిన జనసేన నేత పేరు కూడా నాగబాబే కావడంతో అత్యుత్సాహంతో కథనాలు వండి వారుస్తోంది. టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు అందింది వాస్తవమే, అయితే ఫిర్యాదు చేసింది ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కాదు, మొయిళ్ల నాగబాబు. ఆయన కూడా జనసేన నాయకుడే. ఆయన ఎవరిపై కేసు పెట్టారనేదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు టీడీపీ నేతలేనా, లేక పసుకు కండువాల ముసుగులో ఉన్న అల్లరి మూకలా..? పోలీస్ విచారణలో తేలాల్సి ఉందినాగబాబు పిఠాపురం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ధన్యవాదాలు చెబుతూ ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు. తన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు స్థానిక జనసేన నేతలకు కూడా థ్యాంక్స్ చెప్పారు. అయితే టీడీపీ నేతలు రచ్చ చేయడంపై ఆయన ఎక్కడా పెదవి విప్పలేదు. నాగబాబు పిఠాపురం పర్యటనలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని జనసేన నేత మొయిళ్ల నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేయడం విశేషం. తన విధులకు ఆటంకం కలిగించారంటూ పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాషా కూడా మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేయడం విశేషం. పిఠాపురం వ్యవహారం రెండు పార్టీల అధిష్టానాల వద్దకు వెళ్లింది. ప్రస్తుతానికి ఈ వ్యవహారంపై అధినేతలిద్దరూ సైలెంట్ గానే ఉన్నారు. నాగబాబు తొలి పర్యటనే ఇలా జరగడంతో అటు జనసేన నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. పిఠాపురంలో జనసేనకు పక్కలో బల్లెంలా మారేందుకు టీడీపీ నేత వర్మ శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవి వచ్చి ఉంటే వర్మ సైలెంట్ గా ఉండేవారు. కానీ అటు సీటు త్యాగం చేసి, ఇటు పదవి రాకపోవడంతో ఆయన హర్ట్ అయ్యారు. దీంతో పిఠాపురం కాస్త హాట్ సీట్ గా మారింది. ప్రస్తుతానికి కేసుల వరకు వ్యవహారం వచ్చింది. ముందు ముందు ఇంకే జరుగుతుందో చూడాలి.

# రైజింగ్ స్టేట్ గా ఆంధ్ర

విజయవాడ, ఏప్రిల్ 7,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థిర ధరల ప్రకారం దేశంలోనే అత్యుత్తమ ఆర్థిక వృద్ధిని కనబరిచింది. రాష్ట్రం సాధించిన 8.21 శాతం వృద్ధి రేటు దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో రెండవ అత్యధికం. ఈ విషయాన్ని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ తాజాగా విడుదల చేసిన తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ జాబితాలో మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడు 9.69 శాతం వృద్ధి రేటుతో మొదటి స్థానంలో కొనసాగుతోంది. అయితే, ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ గణనీయమైన వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక సానుకూల సంకేతంగా నిలుస్తోంది. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ తన ఆర్థిక వృద్ధి పథంలో స్పష్టమైన మెరుగుదలను కనబరిచింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో (2023-24) నమోదైన 6.19 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2.02 శాతం అధికంగా, అంటే 8.21 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషం. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకుంటున్నదనడానికి నిదర్శనం. ఇక ప్రస్తుత ధరల విభాగంలో రాష్ట్ర వృద్ధి రేటు మరింత ఎక్కువగా, 12.02 శాతంగా నమోదైంది. ఇది ద్రవ్యోల్బణం, ఇతర ఆర్థిక అంశాల ప్రభావాన్ని సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక వృద్ధి రేటులో దేశంలోనే రెండో స్థానానికి చేరుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. "ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్" అంటూ ఆయన తన ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు. గతంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్ల నుండి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్మాణాత్మక చర్యల ఫలితంగానే ఈ స్థాయి వృద్ధి సాధ్యమైందని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారుఈ అద్భుతమైన విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరి సమష్టి కృషి, విజయంగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడం కోసం అందరూ కలిసి ఐక్యంగా ప్రయాణం కొనసాగిద్దామని ఆయన ఉద్బోధించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన పాలనా విధానాలు ప్రజల నిరంతర సహకారం ఈ అసాధారణ ఫలితాన్ని అందించాయని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధిని సాధించి, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన ఈ తాజా నివేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరైన మార్గంలో పయనిస్తోందని స్పష్టంగా తెలియజేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న అభివృద్ధి, సమర్థవంతమైన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ఈ వృద్ధి గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఈ వృద్ధి రేటు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి , ఉపాధి అవకాశాలను పెంచడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

# పవన్ అలా ముందుకు...

విజయవాడ, ఏప్రిల్ 7

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తక్కువ సార్లు ఢిల్లీకి వెళుతూ వారితో సత్సంబంధాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ ఫ్యూచర్ లో తనకు అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా ఒక్కొక్క మెట్టును పేర్చుకుపోతున్నారు. బీజేపీ కూడా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని గట్టిగా అనుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాదు. ఇప్పుడు కాకుండా అవసరమైన సమయంలో పవన్ ను సీఎం పదవి ఎక్కించాలన్న ఉద్దేశ్యంతో కమలనాధులున్నారు. పవన్ కల్యాణ్ కూడా నిదానంగా మెట్లను పేర్చుకుపోతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు అందరి మనిషిలా కనిపిస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు మిగిలిన సామాజికవర్గాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఫ్యూచర్ సీఎంగా అడుగులు వేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకవైపు హిందుత్వాన్ని భుజానకెత్తుకున్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కల్యాణ్ అటు బీజేపీ మనసును దోచుకోవడమే కాకుండా ఇటు హిందుత్వ నినాదాన్ని అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు.



ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నా ఆయన గోల్ మాత్రం ముఖ్యమంత్రి పదవి అనేలా వ్యవహార శైలి కనిపిస్తుంది. తాజాగా భద్రాచలం రామయ్య కల్యాణానికి హాజరు కావడం కూడా అందులో భాగమేనంటున్నారు. కమ్మ సామాజికవర్గం కూడా చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ ను మాత్రమే ముఖ్యమంత్రిగా కోరుకుంటారు. జగన్ ను ఎట్టిపరిస్థితుల్లో వారు అంగీకరించే పరిస్థితి ఉండదు. ఆర్థికంగా, సామాజికపరంగా, ఎన్ఆర్ఐల నుంచి పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దల వరకూ చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటారు. ఇక ఇటు కాపు సామాజికవర్గం, అటు అభిమానుల బలమైన కోరిక పవన్ సీఎం కావడమే. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గిరిజనులు, దళితులు, బలహీనవర్గాల ప్రతినిధిగా పవన్ కల్యాణ్ తనను తాను మలచుకుంటూ పోతున్నారు. అయితే సుదీర్ఘ కాలం పాటు వేచి చూసైనా పవన్ కల్యాణ్ తన గోల్ ను చేరే అవకాశాలు మాత్రం లేకపోలేదు.

===================

## మద్యం మత్తులో మంటల్లో ఉపాధ్యాయుడి మృతి

సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం మంగలి తండా ఒక ఘటన విషాదంతంగా ముగిసింది. ఒక చిన్న అజాగ్రత్త. అనుకోని ప్రాణ నష్టం చేకూర్చింది. మద్యం మత్తులో పడుకున్న ఓ ఉపాధ్యాయుడి జీవితం నిద్రలోనే ముగిసింది. ధారావత్ బాలాజీ (52), స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు. పండగ రోజున కుటుంబం పుట్టింటికి వెళ్లగా లాజీ ఒంటరిగా ఇంట్లో మద్యం తాగి, సిగరెట్ తాగుతూ మంచంపై పడుకున్నారు. అయితే, సిగరెట్ ఆర్పకుండానే నిద్రలోకి జారిపోయారు. కొద్ది సేపటికే మంచం పై మంటలు చెలరేగాయి. కూలర్ గాలి తోడవడంతో ఒక్కసారిగా భారీగా మంటలు వ్యాపించాయి. చుట్టూ ఎవరూ లేకపోవడం, మత్తులో ఉండటంతో బాలాజీ మంటలలో చిక్కుకుని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కోదాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సంబేపల్లి రోడ్డు ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి దుర్మరణం

అన్నమయ్య

అన్నమయ్య జిల్లా సంబేపల్లి రోడ్డు ప్రమాదంలో హంద్రీ నీవా సుజల శ్రవంతి డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. రాయచోటి - చిత్తూరు రోడ్డు సంబేపల్లె వద్ద సోమవారం రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనా స్థలానికి సంబేపల్లె పోలీసులు చేరుకున్నారు. స్థానికుల సాయంతో కారులో ఇరుక్కుపోయిన డిప్యూటీ కలెక్టర్ ను వెలికితీసి వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయారు. పీలేరు నుంచి రాయచోటి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ కు హాజరయ్యేందుకు వెళ్తుండగా సంబేపల్లె మండలం యర్రగుంట్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.

విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సుగాలి రమ కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలి

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి ప్రజావాణికి 120 వినతులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశము హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 120 పిర్యాదులు సమర్పించారని,వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.

# తమ తల్లిదండ్రుల స్మారకార్థం చలివేంద్రం ప్రారంభం

రామగుండం :

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రమేష్ నగర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఆదివారం కాకతీయ నగర్ దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. నిర్వాహకులను సిఐ అభినందించారు. అనంతరం నిర్వాహకులు సతీష్ రావు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు నారదాసు ప్రతిభారాణి-సురేందర్రావు స్మారకార్థం ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసి ఇక్కడి ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు, వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఆటో యూనియన్ సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ నగర్ చౌరస్తా అడ్డా ఆటో డ్రైవర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# భార్య చేతిలో కాంట్రాక్టర్ హతం

ఖమ్మం

ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ లో నివాసం ఉంటున్న కాంట్రాక్టర్ కాసాని రవి ప్రసాద్ భార్య చేతిలో హతమయ్యాడు. ఆదివారం అర్ధరాత్రి రవి ప్రసాద్ భార్య లావణ్య మధ్య ఘర్షణ జరిగింది. లావణ్య రవి ప్రసాద్ ను నెట్టడంతో గోడకు తగిలి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహం ను ఖమ్మం ప్రభుత్వ మార్చురీకి తరలించారు.

# కల్తి మద్యంపై పోలీసుల దాడులు

నల్గొండ

నల్గొండ జిల్లా చండూర్ ప్రాంతంలో కల్తీ మద్యం మాఫియా రెచ్చిపోయింది. ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఓ గ్యాంగ్ కు చెక్ పెట్టేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో, చండూర్, నాంపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లోనే ఈ భారీ కల్తీ మద్యం ముఠా గుట్టు రట్టయింది. కల్తీ మద్యం సేవించి ఆసుపత్రి పాలైన బాధితులు, ఈ మద్యాన్ని తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ముఠా సభ్యుల కాల్ డేటా వివరాల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ముఠాకు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో వెలుగులోకొచ్చిన ఈ కల్తీ మద్యం తయారీకి బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వం వహించాడు. నలుగురు ఏజెంట్లు, డ్రైవర్లను ఉపయోగించి, కోళ్ల ఫారాల్లో స్పిరిట్ నిల్వ చేసి, అక్కడి నుండి స్థానికంగా సరఫరా చేయాలని ఈ ముఠా పన్నాగం పన్నింది. ఈ కోళ్ళ ఫారం యజమాని కూడా ఈ నేరంలో భాగస్వామిగా ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. స్వాధీనం చేసుకున్న స్పిరిట్ బాటిల్ లను, మద్యం శాంపిల్స్ను ల్యాబ్ పరీక్షలకు పంపించారు. ఈ మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలపై వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లు

ట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన

అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు.

ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 'ట్రంప్ గో బ్యాక్', 'హ్యాండ్స్ ఆఫ్ డెమోక్రసీ', 'మస్క్ వాస్ నాట్ ఎలెక్టెడ్' వంటి నినాదాలతో వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, చికాగో, మయామి వంటి నగరాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనాలు, ఫెడరల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలు, టారిఫ్ ల విధింపు, మస్క్ చేతిలో ప్రభుత్వ డేటా గోప్యతపై ప్రజలు తమ ఆందోళనలను కేంద్రీకరించారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## -ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ శ్రావణి.

మంథని ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎంఎల్ హెచ్ పి డాక్టర్ ఆర్ శ్రావణి, ఏఎన్ఎం పి.శ్వేతలు సూచించారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంథని మండలంలోని గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సృజన్ ఆదేశాల మేరకు ఎంఎల్ హెచ్ పి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులు, నవజాత శిశువులు, వివిధ వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలు,వాటి నివారణ-సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

# వైసీపీ సీఎంగా.. భారతి

విజయవాడ, ఏప్రిల్ 7



వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉ ండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

ఏలూరు, ఏప్రిల్ 7,

అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

# గర్భం కాని గర్భం... 9 నెలల తర్వాత అసలు రహస్యం

రాజమండ్రి, ఏప్రిల్ 7,

అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.

దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు. వారి మాటలను భరించలేక పోయిన మహిళ గర్భం దాల్చానంటూ అందరినీ నమ్మించింది. ప్రతినెలా భర్తతో కలిసి రాజమహేంద్రవరం ఆస్పత్రికి వెళ్లేంది. భర్తను బయటే ఉంచి వైద్యురాలి వద్దకు వెళ్లేది. గర్భం దాల్చడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి మాట్లాడి వెళ్లిపోతుండేది. భర్తకు, అత్తింటిలోని వారికి మాత్రం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పేది.నెలలు గడుస్తుండటంతో గర్భిణిలా కనిపించేందుకు చీర లోపల ఒత్తుగా దుస్తులు అమర్చుకునేది. తొమ్మిది నెలలు నిండడంతో ఈనెల 3న భర్త, అత్తతో కలిసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి ప్రసవం కోసమని వెళ్లింది.

అక్కడ ఏం చేయాలో ఆమెకు పాలుపోలేదు. దీంతో ఆ మహిళ మరో కొత్త ప్లాన్ వేసింది. ఆస్పత్రి వద్దకు వెళ్లాక వెంటనే వస్తానని చెప్పి భర్త, అత్తకు దూరంగా వెళ్లింది. ఎంతసేపటికి భార్య రాకపోవటంతో ఆస్పత్రి వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో భర్త, అతని తల్లి వెతికారు. ఆచూకీ దొరక్కపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించిగా మహిళ ఓ ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు. చివరకు కాకినాడలో ఉన్నట్లు తెలుసుకొని భర్త, అత్త అక్కడి వెళ్లి ఆమెను ప్రశ్నించారు. అక్కడ ఆస్పత్రిలో ప్రసవానికి భయపడి వచ్చేశానని.. స్నేహితురాలి సూచనతో ప్రసూతి కోసం కాకినాడ జీజీహెచ్ లో చేరగా, కవలలు జన్మించారని చెప్పింది. కానీ, పుట్టిన వెంటనే ఆ పిల్లలను ఎవరో ఎత్తుకెళ్లారని చెప్పింది. దీంతో అనుమానం వచ్చి పోలీసులు లోతుగా విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది.పెండ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం లేకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లో వాళ్ల మాటలు భరించలేక గర్భం దాల్చానంటూ మహిళ అబద్ధం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అత్తింటివారికి, భర్తతోపాటు సదరు మహిళకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. అయితే, గర్భందాల్చకపోయినా లోకం నిందలకు భయపడి గర్భందాల్చినట్లుగా అందరినీ నమ్మించేందుకు ఆ మహిళ తొమ్మిదినెలలు మానసిక యాతన అనుభవించింది.

# శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడమే బిజెపి ముఖ్య సిద్ధాంతం

## ఎస్సారెస్పీ కెనాల్ డి 83, డి 86 ద్వారా పెద్దపల్లి జిల్లాకు రెండు తడులు ఇవ్వాలి

## బిజెపి నాయకులు దుగ్యాల ప్రదీప్ కుమార్

## పెద్దపల్లిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి ప్రతినిధి :

బిజెపి ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి లో మరియు మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీ అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. అటల్ బిహారీ వాజ్‌పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డాయన్నారు. 1980లో ప్రారంభించిన బిజెపి పార్టీ దేశములోని సామాజిక సమరసత, సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షన, దృఢమైన జాతీయరక్షణ ధ్యేయంగా మరియు ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు మరియు అట్టడుగు స్థాయి ప్రజలకు ప్రభుత్వ అందించే సంక్షేమ పలాలు అందాలని శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి ఉందని అన్నారు. చివరి పంక్తిలో వ్యక్తికి తొలి పంక్తిలో ఉన్న వ్యక్తి పొందే ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిందతం ఆచరిస్తూ అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో అమిత్ షా, జేపీనాడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి, నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైనది భారతీయ జనతా పార్టీ దిన్ దయల్ ఉపాధ్యాయ సిద్ధాంతానికి అనుకూలంగా బిజెపి పార్టీ భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం, భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం, దేశాన్ని అభివృద్ధిపథంలోకి పయనింపజేయడం, ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం మొదలగునవి బిజెపి పార్టీ బైలా లో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు ఉన్నాయని వెల్లడించారు. దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుంది అన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అయ్యాక భారతదేశాన్ని ఒక అత్యున్నతమైన పటిష్టమైన ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. జమ్ము కాశ్మీర్లో 37 ఆర్టికల్ రద్దు చేయడం గాని అయోధ్యలో రామ జన్మభూమి నిర్మించడం గాని సి ఏ ఎన్ ఆర్ సి బిల్లును తీసుకురావడంలో గాని, భారత దేశంలో సరిహద్దులో పటిష్టమైన ఆర్మీ ని తయారు చేయడంలో గాని, ఈరోజు ప్రపంచంలో భారత ఆర్మీ వ్యవస్థను టాప్ 5 లో ఉంచడంలో బిజెపి ఏనలేని కృషి చేయడం జరిగిందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక పటిష్టమైన దేశంగా తీర్చిదిద్దడమే కాకుండా ఈరోజు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత ప్రభుత్వాలు సాధించలేని విధంగా మెరుగుపడడం జరిగిందని అన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ డి 83, డి 86 ద్వారా పెద్దపల్లి జిల్లాకు రెండు తడులు ఇవ్వాలని అన్నారు. అలాగే ప్రస్తుతం పెద్దపల్లి అసెంబ్లీలో డి 83, డి 86 ఎస్సారెస్పి కెనాల్ పారకం పై ఆధారపడి రైతులు లక్షల ఎకరాలలో మొక్కజొన్న, వరి పంట సాగు చేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఇంక రెండు తడులు ఇవ్వాలని రైతులు ఎస్సారెస్పీ జిల్లా అధికారులను సంప్రదించగా ఎస్సారెస్పీ నీళ్లు ఇక రావు ఏమన్నా నీళ్లు కావాలంటే పై స్థాయిలో పైరవీలు చేసుకోమని చెప్పి రైతులతో అనడం జరిగిందని అన్నారు. ఒకవేళ నీరు ఇవ్వకుంటే అరుకలం కష్టపడి పంట వేసిన రైతులకు సంబంధించిన వేల ఎకరాలలో వరి మరియు మొక్కజొన్న పంటలు నీళ్లు లేక ఎండిపోయి రైతులు నష్ట పోవాల్సి వస్తదన్నారు. కావున మేము స్థానిక ఎమ్మెల్యే ని మరియు మంత్రి ని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతుల పక్షాన ఇంకొక తడి ఇవ్వాలని మేము డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, మేకల శ్రీనివాస్, పోల్సని సంపత్, ఈర్ల శంకర్, ఓల్లే తిరుపతి, రాజం మహంత కృష్ణ, ఓదెల మండల అధ్యక్షులు కరేంగుల శ్రీనివాస్, మహేందర్, యాదవ్, కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్, ముంజ రాజేందర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు హరీష్, గుడ్ల సతీష్ పలువురు పాల్గొన్నారు

# లిఫ్ట్ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

హైదరాబాద్:

హైదరాబాద్లో మరోసారి లిఫ్ట్ ప్రమాదం తలెత్తింది. ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటి మజీద్ ఎదురుగా ఉన్న ఓ అపార్ట్మెంట్లో ఐదవ అంతస్తు నుండి ఒక్కసారిగా మొదటి అంతస్తులోకి లిఫ్ట్ పడిపోయింది. ప్రమాద సమయంలో లిఫ్ట్లో ఆరుగురు ఉన్నారని ఇందులో ముగ్గురు చిన్నారులు ముగ్గురు పెద్దలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో చిన్నారులకు ఎలాంటి హాని జరగలేదని లిఫ్ట్ లో ఉన్న ముగ్గురు పెద్దలకు మాత్రం ఒకరికి వెన్నుపూస మరి ఇద్దరికీ కాళ్లు ఫ్రాక్చర్ అయినట్లు నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ తెలిపారు. గాయపడ్డ వారిని పరామర్శించేందుకు ఆయన హుటాహుటిన ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి చేరుకొని వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ మెయింటెనెన్స్ కోసం డబ్బులు తీసుకున్నప్పుడు కచ్చితంగా మెయింటెనెన్స్ చేయాలని అపార్ట్మెంట్ యజమానులకు సూచించారు. కేసు నమోదు చేసుకొని ఆసిఫ్ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ లో ఎయిర్ ట్యాక్సీ...

హైదరాబాద్, ఏప్రిల్ 7,

భారతదేశంలో ఎయిర్ మొబిలిటీ రంగంలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. సర్లా ఏవియేషన్ అనే ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ దేశంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీ "శూన్య"ను 2028 నాటికి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మొదట ఈ సేవ బెంగళూరులో ప్రారంభించబడుతుంది. ఆ తర్వాత ఢిల్లీ, ముంబై, నోయిడా, పూణే వంటి మహానగరాలకు విస్తరించబడుతుంది. ఈ సేవను భారతదేశం అంతటా 5 సంవత్సరాలలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈఓ అడ్రియన్ ష్మిట్ తెలిపారు. ప్రత్యేక విషయం ఏమిటంటే, దీని ఒక ట్రిప్ ధర ఓలా, ఊబర్ ప్రీమియం క్యాబ్ సర్వీస్‌తో సమానంగా ఉంటుంది. తద్వారా ఇది సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది. శూన్య ఎయిర్ టాక్సీ పూర్తిగా ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేయబడింది. ఇది గంటకు 250 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ఎగరగలదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అయితే, ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి దీనిని 25 నుండి 30 కిలోమీటర్ల దూరంలోని నగర ప్రయాణాల కోసం ఉపయోగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టాక్సీలో ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్ ప్రయాణించవచ్చు. దీని మొత్తం లోడింగ్ సామర్థ్యం దాదాపు 680 కిలోగ్రాములు. కంపెనీ ప్రస్తుతం దీని నమూనాను ప్రదర్శించింది, అయితే ఉత్పత్తి వెర్షన్‌లో అనేక సాంకేతిక నవీకరణలు చూడవచ్చు. శూన్య ఎయిర్ టాక్సీని కేవలం ప్రయాణీకుల రవాణా కోసం మాత్రమే కాకుండా, అత్యవసర వైద్య సేవల కోసం కూడా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని తీవ్రమైన రోగులను ట్రాఫిక్ నుండి తప్పించి సమయానికి ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత ఎయిర్ అంబులెన్స్ సేవను కూడా ప్రారంభిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఆవిష్కరణ భారతదేశం ఏరోస్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ దిశగా ఒక విప్లవాత్మక అడుగుగా పరిగణించబడుతోంది.

# మ్యాట్రిమోనీ యప్ తో మోసం

హైదరాబాద్, ఏప్రిల్ 7,

హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్‌గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ హౌజూ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్‌లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్‌ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు. పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్ ఆధారాలతో సహా బలమైన ఆధారాలను సేకరించారు.

# 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే.

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అత డు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857- 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకా రులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రా మంగా భావిస్తారు. దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీ య కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమ య్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 8న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్థం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.

# 15 తర్వాత అమరావతికి మోడీ...

అమరావతి,ఏప్రిల్ 7,

గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. పిడికెడు మట్టి, చెంబుడు నదీ జలాలను తీసుకొచ్చారు. నిధులిస్తారనుకుంటే, నీళ్లు, మట్టి మాత్రమే ఇచ్చారంటూ అప్పట్లో ఓ రేంజ్ లో సెటైర్లు పేలాయి. ఆ తర్వాత టీడీపీ, బీజేపీకి మధ్య వైరం మొదలు కావడంతో ఆ ప్రహసనాన్ని టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుబట్టారు. మళ్లీ ఇప్పుడు అదే సీన్ రిపీట్ కాబోతోంది. ఈనెల 3వ వారంలో అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ రాబోతున్నారు. కనీసం ఈసారయినా ఆయన నిధులు తెస్తారా.. అమరావతికి, ఏపీకి ఏదైనా శుభవార్త చెబుతారా అనేది వేచి చూడాలి. ఈనెల మూడో వారం లేదా, నాలుగో వారంలో ప్రధాని మోదీ అమరావతికి వస్తారని తెలుస్తోంది. అధికారికంగా ఈ పర్యటన ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రధాని మోదీ రాక కోసం ప్రభుత్వం ఆల్రడీ ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ఆయన చేతుల మీదుగా మొదలు పెట్టడానికి ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షమంది హాజరయ్యేలా, భారీ ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నారు. వెలగపూడి సమీపంలో రాష్ట్ర సచివాలయం వెనక ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. 250 ఎకరాల్లో సభ ఏర్పాట్లు చేస్తున్నారు. సభాప్రాంగణానికి చేరుకోడానికి 8 మార్గాలను గుర్తించారు, ఆయా మార్గాలకు ఇన్ చార్జ్ లను నియమించి అన్నీ పక్కాగా జరిగేలా చూస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల కాన్సెప్ట్ పూర్తిగా పక్కనపడిపోయినట్టయింది. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని తేలిపోయింది. వైసీపీ కూడా మూడు రాజధానుల నిర్ణయాన్ని అటకెక్కించేసిందని అర్థమవుతోంది. ఆ మధ్య శాసన మండలిలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మూడు రాజధానుల విషయంలో తాము ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అమరావతిని కాదంటే ఫలితం ఎలా ఉంటుందో జగన్ కి తెలిసొచ్చిందని టీడీపీ నేతలు అంటున్నారు. ఒకరకంగా జగన్ కూడా తన మూడు రాజధానుల నిర్ణయాన్ని పక్కనపెట్టేసినట్టేనని తేలిపోయింది. ఈ



దశలో అమరావతి నిర్మాణాన్ని తిరిగి భుజానికెత్తుకున్నారు సీఎం చంద్రబాబు. ప్రపంచంలోనే గొప్ప రాజధానిగా అమరావతికి గుర్తింపు తెస్తామంటున్నారు. 2014లో తొలిసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతికి మోదీ శంకుస్థాపన చేశారు. ఉద్దండరాయునిపాలెంలో రాజధాని నగర నిర్మాణానికి 2015 అక్టోబరు 22న విజయదశమి నాడు ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొంతమేర పనులు జరిగినా అనుకున్న టైమ్ కి అవి పూర్తి కాలేదు. 2019లో ప్రభుత్వం మారడంతో అమరావతి నిర్మాణ పనులు ఆగిపోయాయి. జగన్ మూడు రాజధానుల వ్యూహం తెరపైకి తెచ్చారు. దీంతో అమరావతిని పక్కనపెట్టారు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి పనుల్లో పురోగతి కనపడుతోంది. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి తిరిగి ప్రధాని మోదీనే ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. మోదీతో కొత్త నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయిస్తారు. అమరావతి నిర్మాణానికి ఈసారి 15వేల కోట్ల రూపాయలు నిధులిస్తామని కేంద్రం చెప్పింది. ఇందులో కొంత అప్పు, మరికొంత గ్రాంట్ రూపంలో రానుంది. అయితే ఆ అప్పు కూడా తిరిగి చెల్లించే అవసరం లేకుండా కేంద్రం రుణమాఫీ చేస్తుందని రాష్ట్రం ఆశిస్తోంది. ఈ దశలో అమరావతికి వస్తున్న ప్రధాని మోదీ.. మరిన్ని నిధులకు హామీ ఇస్తారేమో చూడాలి. కేంద్రంలో బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ లేని ఈ సమయంలో కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న ఈ టైమ్ లో ఏపీకి కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా వరాలు ప్రకటిస్తుందనే అంచనాలున్నాయి.

# ప్రవీణ్ కేసు..కొత్త మలుపులు..

రాజమండ్రి, విజయవాడ, ఏప్రిల్ 7, (

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషం.ప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు. హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మృతి విషయంలో ఏపీ పోలీసులు నిజాలు దాచిపెడుతున్నారని కూడా ఆరోపించారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారు.ప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు చెందిన పాస్టర్ అజయ్ పై తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. వైసీపీ క్రైస్తవ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నిలింగంపై కూడా కేసు నమోదైంది.

# వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా

పాట్నా, ఏప్రిల్ 7,

ఎన్డీఏలోవక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారంలోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. కానీ బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

హైదరాబాద్‌గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్వీన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు.

# కోట్ల ఆస్తిని వదిలేసి.. సన్యాసం

గాంధీనగర్ ఏప్రిల్ 7

గుజరాత్ లోని నగరానికి చెందిన జైన్ బ్లాక్‌కు చెందిన నరేంద్ర గాంధీ, సంగీత గాంధీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారిలో, ఇప్పుడు 26 ఏళ్ల కుమార్తె నికితా విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని సన్యాసం స్వీకరించాలని నిర్ణయించుకుంది. నరేంద్ర గాంధీ ఒక కోటీశ్వరుడు. గొప్ప ధనవంతుడు. అయితే, ఇప్పుడు బిలియనీర్ కుమార్తె నికితా సిరి తన సంపదను వదులుకుంది. నికిత గత ఏడు సంవత్సరాలుగా సన్యాసి కావాలని కోరుకుంది. ఆమె కోరిక ఇప్పుడు నెరవేరింది. నికిత సన్యాసం స్వీకరించాలని నిర్ణయించుకోవడంతో, ఆమె బంధువులు యాద్గిర్‌లో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. వివిధ సంగీత వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది, మొత్తం జైన సమాజం అందులో పాల్గొంది. నికితా ఇకపై ఎలాంటి వస్తువులను ఉపయోగించనందున ఊరేగింపు సమయంలో ప్రజలకు కొత్త దుస్తులతో సహా వివిధ వస్తువులను విరాళంగా ఇచ్చింది. ప్రమాణాలు అంగీకరించిన తర్వాత, అత్యంత కష్టతరమైన మార్గాన్ని తీసుకోవాలి. బూట్లు ధరించకూడదు, రవాణా కోసం ఎటువంటి వాహనాలను ఉపయోగించకూడదు. మీరు ఒకే చోట రెండు రోజుల కంటే ఎక్కువ ఉండకూడదుతెల్లని, శుభ్రమైన బట్టలు ధరించాలి. రోజువారీ నడక జీవితాన్ని గడపాలి. సన్యాసం స్వీకరించిన తలవెంట్రుకలను బ్లేడు ఉపయోగించకుండా చేతితోనే గుండు చేయించుకుంటారు. నికితా ఇంత కష్టతరమైన జీవితాన్ని ఎంచుకుంది. నాన్న ధనవంతుడు అయినప్పటికీ, అవన్నీ వదిలేసుకుంది. తన కుటుంబాన్ని, బంధువులను విడిచిపెట్టి సన్యాసిగా మారడం గురించి మాట్లాడిన నికిత, "గురుకులవాసికి వెళ్లడం నాకు సంతోషంగా ఉంది" అని అన్నారు.

అన్నీ వదిలి వెళ్ళడం పట్ల నాకు ఎలాంటి బాధ లేదు అని, నేను చాలా సంతోషంగా ఉన్నాను" అని నికిత వెల్లడించింది. భగవంతుడు మహావీరుడు చెప్పినట్లుగా, నా ఆత్మ పరమాత్మగా మారాలని కోరుకుంటుంది, అందుకే నేను ఈ మార్గాన్ని ఎంచుకున్నాను. చాలా కాలంగా, నా తండ్రితో సహా మొత్తం కుటుంబం నాకు కారు, బైక్‌తో సహా నేను అడిగినవన్నీ ఇచ్చింది. కానీ, "నాకు ఇప్పుడు అందులో ఏవీ వద్దు" అని నికిత పేర్కొంది. ఏడు సంవత్సరాల క్రితం, నేను ఈ జీవితం వద్దు అని నిర్ణయించుకున్నాను. అందుకే, నేను సన్యాసి కావాలని నిర్ణయించుకున్నాను. కానీ, తల్లిదండ్రులు మొదట్లో ఒప్పుకోకపోయినా.. వారిని ఒప్పించి, 7 సంవత్సరాల తర్వాత, నేను పరమాత్మ మార్గంలో నడిచేందుకు సిద్ధం అయ్యానని చెప్పింది.

# పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు షర్మిలా రెడ్డి

విజయవాడ

ఏపీ పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా, వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే, ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందని అన్నారు.

పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే, ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారింది. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యింది. వైద్య సేవలను విస్తృత పరుస్తామని.. వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండని అన్నారు.

ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత మీదే అని తెలుసుకోండి. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవండి. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా, అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోండి. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# విశాఖ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాఖపట్నంఅల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో అయన శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు

# పోలీసుల అదుపులో ఆహ్మాద్ బాష

కడప మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష సోదరుడు అహ్మద్ భాషా కడప పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం. అహ్మద్ బాషాను కడప పోలీసులు ఆదివారం ముంబై లో అరెస్ట్ చేసారు. సోమవారం ఉదయం భద్రత నడుమ కడపకు తెచ్చారు.

# బెట్టింగ్ లో పోగొట్టుకుని యువకుడి ఆత్మహత్య

సికింద్రాబాద్. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పులపాలైన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పరిధిలో జరిగింది. సుచిత్ర బి. హెచ్. ఈ. ఎల్ క్వార్టర్స్ లో ఉండే రాజ్వీర్ సింగ్ ఠాకూర్ ప్రైవేటు ఉద్యోగం చేసేవాడని రైల్వే పోలీసులు తెలిపారు. అతని చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో నాయనమ్మ, చిన్నాన్న వద్ద ఉంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కొంత కాలంగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి మద్యానికి బానిసై అప్పుల పాలయ్యాడు. అప్పుల ఎక్కువ అవడంతో మనస్థాపానికి గురై తెల్లవారుజామున సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైల్ కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# కుటుంబసభ్యుడిలా లోకేష్ మాపై శ్రద్ధ వహిస్తున్నారు

**-జాలాది వాసంతి, కొలనుకొండ.**

నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా వచ్చిన తర్వాత దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. 16ఏళ్లుగా వేం పట్టాలకోసం ఎదురుచూస్తున్నాం. కుటుంబసభ్యుడిలా ప్రత్యేక శ్రద్ధ వహించి మా సమస్యను పరిష్కరించారు. పార్టీలతో సంబంధం లేకుండా మా ప్రాంతంలో ఉంటున్న వారందరికీ పట్టాలు ఇచ్చారు. గతంలో పనిచేసిన వాళ్లెవరూ ఈవిధంగా చేయలేదు. ఎన్నికలకు ముందు, తర్వాత కూడా మావద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నారు. మళ్లీ లోకేషే మా శాసనసభ్యుడిగా రావాలని కోరుకుంటున్నాం.

# సన్నబియ్యం పంపిణీతో పేదల ఇంట్లో పండగ

కమాన్ పూర్రామగిరి మండలంలోని సుందిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డికి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, గ్రామస్థులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ చరిత్రలోనే కానీ విని ఎరగని రీతిలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కుటుంబాల కోసం తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైనటువంటి ప్రధాన పాత్ర పోషించినటువంటి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్గా దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉండి ఈ పథకాలను లబ్ధిదారులకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసినటువంటి శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నారని వారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలలో 500 గ్యాస్ సిలిండర్, ఉచిత మహిళ బస్సు, ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పెంపు, జాబ్ క్యాలెండర్లో శ్రీధర్ బాబు చేసినటువంటి కృషి అమూల్యమైనదని వారన్నారు.

# ఒంటిమిట్టలో మంత్రుల బృందం పర్యటన

కడప

ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సందర్శించింది. ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 11న సీఎం చంద్రబాబు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో సోమవారం ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పలువురు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెచ్సీయూ భూములు ప్రభుత్వ తీరును తప్పు పట్టిన ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రేవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్టూడెంట్స్ అసోసియేషన్ , అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ , ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 400 ఎకరాల భూమి వేలం అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉండే యూనివర్సిటీని బుల్డోజర్లతో యుద్ధవాతావరణం నెలకొల్పారన్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని... కానీ జీవవైవిధ్యాన్ని నాశనం చేసేలా ప్రకృతిని ధ్వంసం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్ లను పరిగణలోకి తీసుకుని , ఆ భూమిని యూనివర్సిటీ కు అప్పగించాలని ఆర్ కృష్ణయ్య కోరారు.

# 11న అంగరంగ వైభవంగా.. కోదండరాముడి కళ్యాణోత్సవ ఏర్పాట్లు..!



కడప, ఏప్రిల్ 7(భారత శక్తి) : అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యానోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్. సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు.

సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స. శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నాయన్నారు. 12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేశామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి విజిలెన్స్ ఎస్పీ హర్షవర్ధన్ రాజులు మాట్లాడుతూ టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా ఈ ఏడాది కూడా కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్%ఌ% సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.

::ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన ::


అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సమవుతా, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఐ%ఌ%పీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్

విజయవాడ, 7 ఏప్రిల్,(భారత శక్తి): విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. షఫి మహమ్మద్ 2009 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఆయన



2024 నవంబర్ నుంచి ప్రాంతీయ వార్తా విభాగంలో సహాయ సంచాలకుడిగా పధవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో షఫి మహమ్మద్ ఒడిషా, తెలంగాణ, ఆంధ్ర, అండమాన్ నికోబర్ పోర్టుబ్లయిర్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు విభాగాల్లో పనిచేశారు. ఆయన క్షేత్ర ప్రచార విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణిలతో పలు పధవుల్లో పని చేశారు. ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వంచే వెలువడుతున్న యోజన అభివృద్ధి మాసపత్రికకు సంపదకుడిగా, డిఒపిటి ప్రాంతీయ సంక్షేమ అధికారిగా పలు విధులు నిర్వహించారు. దూరదర్శన్ వార్తా విభాగాన్ని మరింతగా మెరుగ్గా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వ పథకాలను దూరదర్శన్ ద్వారా ప్రజల్లో తీసుకొని వెళ్లడానికి కృషి చేస్తానని షఫి మహమ్మద్ తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఏం పి నాయుడు.

తిరుపతి.

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న తిరుపతి రూరల్ మండలం అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు మరియు కార్యకర్తలు పాల్గొని భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కడా ఎటువంటి మచ్చ లేకుండా పార్టీ కార్యక్రమాలు అన్ని కూడా చాలా చక్కగా నడిచాయి అని చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేడసానీ పురుషోత్తమ



నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు, తిరుపతి రూరల్ మండలం అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందనీ కార్యకర్తలు అందరూ పార్టీకి లోబడి పని చేయాల్సి ఉంటుందని భారతీయ జనతా పార్టీ చేసే ప్రతి కార్యక్రమంలోనూ కార్యకర్తలు అందరూ పాలు పంచుకోవాలని సందర్భంగా తెలియజేసారు. బిజెపి ప్రస్థానం రెండు సీట్లు నుంచి ఈరోజు 330 కి పైగా సీట్లతో దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలో ఉందని ఎన్నో ప్రజా రంజక పథకాలతో ప్రపంచంలో ముందుకు దూసుకెళుతోంది విజయ్ కుమార్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రూపేష్ బాబు ,నాగరాజు శెట్టి, ఎస్ విజయ్ కుమార్, డి వెంకటరమణ, మోహన్, మురళి ఓబీసీ మోర్చా ,లక్ష్మీదేవి, జ్యోతి ,వెంకటరామయ్య, వెంకటేష్, సుధాకర్, ప్రసాద్ , శుభకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం..

కమాన్ పూర్

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షుడు గుర్రం లక్షణాలు దంపతులను బి. ఆర్. ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బిట్. బిట్. డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి నెలలో గోదావరిఖనిలో జరిగిన ఉగాది పురస్కారాలలో భాగంగా వివిధ రంగాల్లో కృషిచేసిన వారికి అవార్డుల ప్రాధానోత్సం జరిగింది. ఈ అవార్డులో భాగంగా కమాన్ పూర్ గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు కి సేవా రత్నా అవార్డ్ అందుకున్న సందర్భంగా ఆదివారం జూపాక మూర్తి ఆధ్వర్యంలో అవార్డ్ గ్రహీత గుర్రం లక్ష్మిమల్లు ని శాలువతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, బి. ఆర్. ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, నాయకులు నీలం శ్రీనివాస్, జాబు సతీష్, గుర్రం రవి, రాంపెల్లి రవి, తోట రాజ్ కుమార్, సాన సురేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చండి

**నీటి సమస్యను పరిష్కరించండి.**

**ఉపాధి హామీ ద్వారా 200 రోజులు పని దినాలు పెంచండి.**

**పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలు చెల్లించండి**

**రైతు కూలి సంఘం డిమాండ్.**

కౌతాళం మండల పరిషత్ కార్యాలయంఎదుట రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ ఆర్ డి ఓ యోగేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ప్రజా సమస్యలు మాత్రం పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని మండిపడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని. పది రోజులు ఒకసారి త్రాగునీరు వదులుతున్నారని ప్రతి గ్రామంలో నిటి ఎద్దడి లేకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులదే అని గ్రామాల్లో చెడిపోయిన బోర్లుగానీ, భోరింగులు గాని మరమత్తులు చేపట్టాలని ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకోని ప్రతి గ్రామంలో త్రాగు నీటి వసతిని కల్పించాలి కోరారు. త్రాగు నీటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వలస నివారణ చర్యలు చేపట్టాలి. కుటుంబంతో ప్రతి ఒక్కరికి 200 వందల రోజులు ఉపాధి పనులు కల్పించాలి. ప్రతి వీధి లెట్లు ఉండేటట్లు చూడాలి. గ్రామల్లో డ్రైనేజు కాలువ పూడికను తీయించాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. ప్రతి 4 రోజుల ఒక సారి త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కులీ సంఘం నాయకులు రమేష్ , నాగేంద్రప్ప, గోపాల్ , నాగేంద్రప్ప , శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పుట్టపర్తి 7,8 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు

అనంతరం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని 7,8 వార్డు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించారు .స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

## సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో డబ్ల్యూజెఐ ప్రాతినిధ్యం రెండు పోస్టులు దక్కించుకున్న డబ్ల్యూజెఐ సభ్యులు





కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

జిల్లా కేంద్రం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రెండు కీలక స్థానాలు దక్కించుకుంది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో కనబడిన డబ్ల్యూజేఐ సభ్యులు ఐదు ప్రధాన స్థానాల్లో రెండింటిని చేజిక్కించుకున్నారు. డబ్ల్యూజేఐ సభ్యులు బొడ్డు పరుశురాములు ఉపాధ్యక్షుడిగా,

కంకణాల శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల డబ్ల్యూజేఐ రాజన్న సిరిసిల్ల జిల్లా బాధ్యుడు గంగు సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, జిల్లా నాయకులు దారం జగన్నాథ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల జయంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేందర్,

కోశాధికారి వంకాయల శ్రీకాంత్ లకు డబ్ల్యూజెఐ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురుకృపా ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు క్లినికల్ ట్రైనింగ్ అనుమతి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ యు.కాశీనాథ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం.పి.హెచ్ డబ్ల్యూ(ఫిమేల్) మరియు మెడికల్ ల్యాబ్ టెక్నీషియల్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ద్వారా 1సంవత్సర కాల పరిమితితో కూడిన క్లినికల్ ట్రైనింగ్ ఆర్డర్ కాపీ జారీ చేయడం జరిగిందని



భైంసా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ యు.కాశీనాథ్ తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ కాలంలో మెరుగైన వైద్య శిక్షణను పూర్తి చేసుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉన్నారు.

## నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన పరమేశం

సంగారెడ్డి(గుమ్మడిదల)భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 07: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం సోమవారం నూతన తాసిల్దార్ గా పరమేశం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు తాసిల్దార్ కార్యాలయం అందుబాటులో ఉంటుందని, మంచి పాలనా పాలదర్శన కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గుమ్మడిదల రేషన్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (భారత శక్తి) : పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.

ప్రజావాణి లో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి



హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ ఎనమల్ల ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ అభినందించిన జిల్లా వైద్యాధికారి వెంకటరమణ




కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఇండియన్ మెడికల్ అససియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఐఎంఎ హాలులో నిర్వహించిన వేడుకల్లో ఇండియన్ మెడికల్, ఫిజిషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యం అందరికీ అందుబాటులో ఉండేందుకు ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెద ప్రజలకు వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆసుపత్రికి వైదులు, సిబ్బందిచే బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ద్వార 41యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అందించినట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేష్ తెలియజేశారు...దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ సందర్శించి అభినందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయమోహన్ రెడ్డి, తిరుపతి రావు, శ్రీలత, రఘురాం, చైతన్య, రాజేశ్వర్, రత్నాకర్ లు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ బకాయిలు విడుదల చేయాలి: ట్రస్మా గౌరవ అధ్యక్షులు శేఖర్ రావు

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో దాదాపు 180 బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో విద్య అభ్యాసం కొరకు నిర్వహిస్తున్నారనీ, గత రెండు సంవత్సరాలుగా పాఠశాలల్లో ఫీజు బకాయి నిధులు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కరస్పాండెంట్లు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు శేఖర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 2సంవత్సారాల నుండి 200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లకు కేవలం 50కోట్లు మాత్రమే నిధులు కేటాయింపులు చేసుకున్నారుని, ఇంకా 150 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఇప్పటికీ జాడే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి పాఠశాలలో చదువుతున్నది హరిజన గిరిజన పిల్లలే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం తగదని, పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, ఇప్పటికైనా 150కోట్ల నిధులను విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు. బకాయిలు విడుదల చేయలేని పరిస్థితుల్లో తక్షణమే బెస్ట్




అవైలబుల్ పాఠశాలల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై 14,15,37,55,56,59,60 డివిజన్ల మీదుగా ముఖరంపుర జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని దాన్ని కొన్ని పార్టీల మూర?వు పాలన వల్ల దాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడ్డదని అన్నారు. అదే విధంగా వంద సంవత్సరాల క్రితం అంటే 1995 లో మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టారని ఇది



నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ పాదయాత్ర అన్ని డివిజన్లు పూర్తి అయ్యేంతవరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నాయకులు తాజుద్దీన్, మల్లికార్జున రాజేందర్, పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, తమ్మిడి ఎజ్రా, జ్యోతిరెడ్డి, కీర్తి కుమార్, రాజశేకేర్, జూపాక సుదర్శన్, మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారా వెదికే ప్రజావాణి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధిఏప్రిల్ 07:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి



వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వెదికే ప్రజావాణి అని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు వచ్చిన 65 ప్రజావాణి అర్జీలలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,జడ్పీ సీఈవో జానకి రెడ్డి జిల్లా వైద్య అధికారిని గాయత్రి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి: జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి

కడప, ఏప్రిల్,7 (భారత శక్తి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను



పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని కడప పట్టణం మృత్యుంజయకుంటకు నాదెండ్ల సుబ్బన్న వృద్ధాప్య పింఛను పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు.

కడప పట్టణం శని నగర్ కు చెందిన వో. మార్తయ్యా తాను బి.సి. సంక్షేమ శాఖ కార్యాలయంలో స్వీపర్ పనిచేస్తున్నానని చాలా కాలంగా తనకు జీతం రాలేదని ఇప్పించాలని కోరారు. చింతకొమ్మదిన్నె మండల కేంద్రానికి చెందిన షేక్ రబియా వితంతు పింఛన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు.

ఈ కార్యక్రమంలోసాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, సీపీవో హాజరతయ్య, హౌసింగ్ పిడి రత్నమయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్ చేనేత చీరను కొనుగోలు చేసి తన అభిమానాన్ని చాటుకున్న మంత్రి లోకేష్

మంగళగిరిః

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య గారి మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రైలులో లైగింక వేధింపులు పోలీసుల అదుపులో నిందితుడు

సికింద్రాబాద్.. కదులుతున్న రైల్లో వాష్ రూమ్ వద్ద మైనర్ బాలిక పై లైంగిక వేధింపులకు పాల్పడి వీడియోలు చిత్రీకరించిన వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు రిమాండ్ కు తరలించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసి వీడియోలు చిత్రీకరించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. బీహార్ కు చెందిన సంతోష్ కుమార్ బతుకుదెరువు కోసం గత రెండేళ్లుగా బేగంపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వాటర్ బాయ్ గా పనిచేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. తన సోదరుడి వివాహం గత నెలలో జరగగా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాక నెల 1న దర్భంగా రైల్వే స్టేషన్ లో రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్ప్రెస్ రైల్లో హైదరాబాద్ నగరానికి బయలుదేరాడు. ఒరిస్సా కు చెందిన ఓ వ్యక్తి తన భార్య పిల్లలతో కలిసి అదే రైల్లో మరసటి రోజు ఎక్కినట్లు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వాష్ రూమ్ కు వెళ్లిన మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు గురిచేసిన సంతోష్ కుమార్ వాష్ రూమ్ లోనే ఆమెపైఅత్యాచారం చేసి వీడియో చిత్రీకరించాడు. కాసేపటికి నిందితుడి చెర నుండి బయటకు వచ్చిన బాలిక తనపై జరిగిన అఘాయిత్యాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను పరిశీలించారు.

## ఘనంగా విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కమిటీ సభ్యులు దీన్ దయాళ్ జ్యోతి ప్రజ్వలన చేసి



కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి శ్రీరామనవమి శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భవించిందని విద్యాపీఠం గొప్పతనాన్ని శిశుమందిరాల ప్రాముఖ్యతను తెలియజేశారు. గీకురు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రామాయణ%శీ%లోని ముఖ్య విశేషాలను, రాముని గుణ గణాలను తెలియజేశారు.ప్రతి ఒక్కరు శ్రీరాముణ్ణి ఆదర్శ%శీ%గా తీసుకోవాలన్నారు. కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్ ఆవిర్భావ నిధి సమర్పించారు. విద్యార్థుల కోలాటం అందరిని ఆనందింపచేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ళ సత్య విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరం, గోడ ప్రతిని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి సంజయ్

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

నగరంలోని జ్యోతినగర్ లోనీ అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు శ్రీమతి పి. సుజాత రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థినిలకు ఉచిత కుట్టు శిక్షణ శిభిరం నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రారంభోత్సవ



పోస్టర్ ను కేంద్ర హొమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని. అందరూ తమ స్వ శక్తి మీద ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అజయ్ వర్మ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కొండూరి అనిల్ కుమార్, విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా. శ్రీమతి సుజాత రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణ శిభిరం వేసవి సెలవుల్లో జ్యోతినగర్ లోని తమ అమ్మ స్వచ్ఛంద సంస్థ కార్యాలయం లో ప్రారంభిస్తామని తెలిపారు ఆసక్తి గల మహిళలు ఈ క్రింది నంబర్ కు ఫోన్ చేసి 9989455609 సంప్రదించాలని కోరారు.

## అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్7:

మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల



రివార్డ్ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

జిల్లాలో పనిచేస్తున్న సుమారు 2700 పారిశుధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.

మరణించిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల కు చెందిన గురుకొండ రాజబాబు, శ్రీరాముల పల్లెకు చెందిన తిరుపతి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పి.ఎం.జె.జె.బి.వై పథకం ద్వారా మంజూరైన రూ.రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఎందుకు సంబంధించిన ప్రీమియం గత ఏడాది జిల్లా యంత్రాంగమే చెల్లించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లాలోని సుమారు 2700 మంది పారిశుద్ధ్య కార్మికులకు బీమా ప్రీమియం చెల్లించామని గుర్తు చేశారు. కార్మికుల నుండి ఒక్క రూపాయీ తీసుకోకుండా సుమారు పది లక్షల రూపాయల వరకు బీమా చెల్లి ప్రీమియం చెల్లించిందని అన్నారు. వివిధ కారణాలవల్ల కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ ఏడాది కూడా కార్మికులందరికీ బీమా ప్రీమియం జిల్లా యంత్రాంగం ద్వారానే చెల్లించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, అందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని అన్నారు. గతంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపుల ద్వారా కొందరు పారిశుధ్య కార్మికుల్లో టీబీ వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని, న్యూట్రిషన్ కిట్టు తో పాటు ప్రతి నెలా వేయి రూపాయలు అందజేస్తున్నామని అన్నారు.

ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు రూ.20 లక్షల బీమా ప్రీమియం చెల్లించిన మున్సిపల్ కమిషనర్ ఆయూబ్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎల్డీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్ 7 (భారత శక్తి):

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు వరుసల రహదారికి అనుమతి ఇవ్వాలి

### ప్రజావాణిలో దరఖాస్తు చేసిన శ్రీవేంకటేశ్వర కాలని వెల్ఫేర్ సభ్యులు బొంతల, చిందం

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం 8వ డివిజన్ లో కరీంనగర్– హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతమని, ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందనీ శ్రీ వేంకటేశ్వర కాలని వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు చిందం నర్సయ్య, బొంతల కళ్యాణ్ చంద్రలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. 40 సంవత్సరాలుగా



ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని , ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని , ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ తో పాటు, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఉన్నాయని తెలిపారు. తమ ప్రాంతంతోపాటు ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఉన్న ఏకైక ప్రధాన రహదారి వెంటే ఎస్ ఆర్ ఎస్ పి , ఎల్ఎండి కాలనీ, కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్ , మానసిక వికలాంగుల పాఠశాల , బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలతో పాటు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ రామ సాయి దేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి , అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండడంతో అనునిత్యం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉన్నారని చెప్పారు. కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి , రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు . ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం: టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్7:

ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజ్జే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గల ఉద్యోగుల విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజ్జే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉ



ందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజ్జే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజ్జే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, నాయకులు బొజ్జం శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ స్క్రిప్ట్ పంపుతే బండి చదువుతారు

### సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చిఫ్ లకు చిత్తశుద్ధి ఉంది సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని, మాజీ ముఖ్యమంత్రి, బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ స్క్రిప్ట్ రాసి పంపితే చదువుతారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంజయ్ కి కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు. గతంలో సంజయ్ బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే రెండు గంటలకే



అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని, అదంతా బండి కి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్ తో జరిగినట్టు ఉందని దుయ్యబట్టారు. బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్ ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ, మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోధం తెలిపిన ఘనత మా నాయకులదని, నీకేమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి లో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, చర్ల పద్మ, జీడీ రమేష్, సాయిరాం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మాసుం ఖాన్, బషీర్, భారీ, వాసు, శ్రీధర్ రెడ్డి, కీర్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు, ప్రమాదాలు జరిగే అవకాశం: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్07:

రైతులు రోడ్లపై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని సూర్యాపేట జిల్లా ఎస్



పి నరసింహ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన ఆడుతున్నారని రైతులు గమనించి సహకరించాలన్నారు. గత సంవత్సరం యువకుడు ద్విచక్ర వాహనం పై రాత్రి సమయంలో చివ్వెంల నుండి వట్టిఖమ్మంపాహడ్ వైపు వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై ఒకరు మరణించారని, తుంగతుర్తి పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వహనదారుడు ప్రమాదానికి గురై మరొకరు మరణించారని సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల వద్ద కూడా ఇలాంటి ప్రమాదానికి గురై వ్యక్తి చనిపోయారని ఎస్పి గుర్తు చేశారు. కొన్ని ప్రమాదాల్లో వ్యక్తులు గాయాలపాలయ్యారన్నారు.

ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దని కోరారు.కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు అని విజ్ఞప్తి చేశారు. పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# కన్నుల పండువలా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం

## జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

## పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యే

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో రాములోరి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగలా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహెూత్సవం ఇల్లందకుంటలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలివచ్చారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణ మధ్య ఇల్లంతకుంట దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు.

దేవస్థానంలో ఈ నెల 4 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16 వరకు కొనసాగనున్నాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తోంది. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు భారీకేడ్లు,



కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తులు వీక్షించేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం ఆరు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డిఓలు రమేష్, మహేష్ ఏసీపీ శ్రీనివాస్, దేవస్థానం ఈవో సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రాములోరి కళ్యాణం

## అన్నప్రసాద వితరణ చేస్తున్న ఎన్ఆర్ఐ కరివెద రమణారెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

కన్నులపండువగా, అంగరంగ వైభోగంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య డప్పు చప్పులతో కోలాహలంగా జరిగింది.కరీంనగర్ రూరల్ మండలంలో రాములోరి కళ్యాణం కోసం మండపాలు శోభాయమానంగా ఏర్పాటు చేసి సీతారాముల వారిని ప్రతిష్టించి పట్టువస్త్రాలను అలంకరించి చేపట్టారు. అనంతరం వేదపండితులు తలంబ్రాలు అందజేశారు.ఎలబోతారం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ కీ.శే.లు కరివెద నారాయణరెడ్డి జ్ఞానపకార్థం వారి సతీమణి కరివెద మణెమ్మ ఆధ్వర్యంలో వారి కుమారులు, సామాజిక సేవలో పాలుపంచుకుంటు, ఆపదలో మేమున్నామంటూ ముందుకు వస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్న ఎన్ఆర్ఐ కరివెద వెంకటరమణారెడ్డి, వారి సోదరుడు వేణుమాధవ రెడ్డిలు రాములోరి కళ్యాణంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.ఈ సందర్భంగా హనుమాన్ భక్త మండలి సభ్యులు ఎన్ఆర్ఐ వెంకటరమణారెడ్డి, వారి సోదరుడు వేణుమాధవరెడ్డిలను వేదపండితుల సమక్షంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి నిర్వాహకులు బొద్దుల వెంకటేశం, వేల్పుల శ్రీనివాస్, చల్లూరి శ్రీనివాస్, అవుల శ్రీనివాస్, అదేపు శ్రీకాంత్, ఎల్కటూరి రమేష్, తప్పట్ల విఠల్, మహిళా సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

::హనుమాన్ భక్త మండలి నూతన కమిటీ::

కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీహనుమన్ భక్త మండలి గౌరవ అధ్యక్షులుగా కరివెద వేణుమాదవ రెడ్డి, అధ్యక్షులుగా అవుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వాసాల ప్రసాద్, కోశాధికారిగా బొద్దుల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా తప్పట్ల ధర్మయ్య, గుడి నర్సింహారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా గుజ్జేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా చల్లూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా పైడి నాగరాజు, కస్తూరి శ్రీనివాస్, అదేపు శ్రీకాంత్, తప్పట్ల విఠల్, బుచ్చల కొమురయ్య, వాసాల రాము, ఆవుల లక్ష్మన్, తప్పట్ల నర్సయ్య, ఎరవేని పర్శరాము,గసికంటి శ్రీనివాస్, వాసాల వెంకటస్వామి, గంగిపెల్లి నరేష్, తువ్వ శ్రీనివాస్, దాసరి సతీష్, ఎల్కటూరి రమేష్ లను ఎన్నుకొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

# పేదలకు వరమన్న డివిజన్ అధ్యక్షులు గోపి

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

నగరంలోని మారుతినగర్ 30వ డివిజన్ కు చెందిన ఎన్. శివవర్ధన్, పందిళ్ళ రాజేందర్ లు పలు ఆరోగ్య సమస్యల కోసం చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం సీఎం సహాయ నిధిని ఆశ్రయించారు. వారికి సీఎం సహాయనిది నుంచి మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా మంజూరైన చెక్కులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేసినారు, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రేవంత్ సర్కార్ చిత్తశుద్ధితో



పనిచేస్తుందని చెప్పారు

# జాతీయవాద సిద్ధాంతమే పార్టీకి ఊపిరి,కార్యకర్తే బీజేపీ పార్టీకి శక్తి: బీజేపీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

జాతీయవాద సిద్ధాంతమే భారతీయ జనతా పార్టీకి ఊపిరి, పార్టీకి కార్యకర్తే శక్తి అని బిజెపి సీనియర్ నాయకులు బేతి మహేందర్ అన్నారు. బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని 40 డివిజన్ వావిలాలపల్లిలోని 375 పోలింగ్ బూత్ లో పార్టీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. బీజేపీ పార్టీ లక్ష్యం చిట్టచివరి పేదల సంక్షేమం, అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా, ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాద సిద్ధాంతంతో దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్నదని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు, సి.ఏ.ఏ - ఎన్.ఆర్.సి, త్రిబుల్ తలాక్, రామ మందిర నిర్మాణం, కొత్త నేర చట్టాలు, వక్ఫ్ బోర్డు సవరణ లాంటి ఎన్నో చారిత్రాత్మక బిల్లులు ప్రవేశపెట్టి ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేయడం బీజేపీ ప్రభుత్వంకే సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూటి శంకర్, ఉద్ధంటి శివ, రవీందర్ రెడ్డి, సాదు మధుసూదన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సంతోష్ రెడ్డి, కుమార్, తిరుమల్ రెడ్డి, పోలింగ్ బూత్ సభ్యులు, డివిజన్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తికి టీఎన్జీవో ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభించి, అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి):

మండు వేసవిలో ప్రజల, ఉద్యోగుల, అధికారుల దాహార్తి తీర్చడం కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి శబాష్ అనిపించుకున్నారు.

నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు, ఉద్యోగులకు, అధికారుల దాహార్తి తీర్చడం కోసం టీఎన్జీవోల సంఘం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించి, టీఎన్జీవో సంఘాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం నాయకులు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందినీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఇంకా మంచి కార్యక్రమాలకు చేయాలని సూచించారు. ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ



జిల్లా కలెక్టర్ మాకు ఆదర్శనీయమని తాను చేస్తున్నటువంటి కార్యక్రమాలలో భాగంగా పేద పిల్లలకు ఉచిత పుస్తక పంపిణీ , అనాథ పిల్లలకు వివాహం చేయటం, స్థానిక కలెక్టరేట్లో లైబ్రరీని ప్రారంభించడం చాల సంతోషధాయకమన్నారు.మహిళలకు ఆరోగ్యపరమైనటువంటి సమస్యలు తలెత్తినప్పుడు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయడంలాంటి సేవా కార్యక్రమాలు తో పాటు, వేసవికాలంలో గొంతు తడారి పోతూ సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి సమస్యలను పరిష్కరించుకోవడానికి వచ్చేపేద ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం మాకు ఆనందంగా ఉందన్నారు.... ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవ చేయడమే మా కర్తవ్యమన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించిన మానవత్వానికి దగ్గరగా ఉండి మా ఉద్యోగులందరినీ ప్రోత్సహిస్తున్న మాకు ఇలాంటి జిల్లా కలెక్టర్ ఉండడం మా కరీంనగర్ జిల్లా ఉద్యోగులందరి అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. వినూత్న రీతిలో అనాథ అమ్మాయికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివాహము చేసి కరీంనగర్ జిల్లాలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారనీ తెలిపారు.ఆ మహత్కార్యంలో మా ఉద్యోగులందరికీ, సంఘ సభ్యులను భాగస్వాములను చేయడం మాకెంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు. ప్రతి శుక్రవారం సదస్సులు పెడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించుటలో ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ అదేవిధంగా ఆరోగ్య మహిళ పేరిట ఎన్నో కార్యక్రమాలను చేస్తూ మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని పేద విద్యార్థులకు విద్యను అందించుటలో కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. మా ఉద్యోగులందరినీ భాగస్వాములను చేస్తూ కరీంనగర్ జిల్లాకే వన్నె తెచ్చే విధంగా అభివృద్ధి పథంలో కరీంనగర్ జిల్లాను ముందు తీసుకుపోతున్నారని స్పష్టం చేశారు. ఇలాంటి జిల్లా కలెక్టర్లు అన్ని జిల్లాల్లో ఉంటే ప్రభుత్వం మూడు కాలాలపాటు పచ్చగా వర్ధిల్లుతుందని అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాలు

చేస్తున్నటువంటి జిల్లా కలెక్టర్ ను టీఎన్జీవోల సంఘం, టీజేఏసీ పక్షాన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్, కార్యదర్శి డాక్టర్ అరవింద రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, వెలిచాల సుమంత్ రావు, కోట రామస్వామి, శంకర్, ఇరుమల్ల శారద, మంజీత్, పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య,పోలు కిషన్, నగేష్ గౌడ్, శైలజ సబితా, కరుణాకర్, లవ కుమార్, నారాయణ, అజ్గర్, కయ్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఏప్రిల్ 7(భారత శక్తి): ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 881 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 421 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.






# ఐపీఎల్ రిపోర్ట్ కార్డ్: 15 రోజుల్లో ఓడలు బండ్లు.. బండ్లు ఓడలైనయ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో కొత్త ఛాంపియన్‌ను చూస్తామా? పక్షం రోజులుగా జరిగిన మ్యాచులను చూస్తే పరిస్థితి అలాగే ఉంది. ఒక్కసారి టాప్-4లో నిలిచిన జట్లను చూస్తే నిజమేనేమోననిపిస్తుంది. మొన్నటివరకు ఈ జట్లను ఎవరూ పట్టించుకోలేదు. తొలి నాలుగులో 'ఆ మూడు' తప్పక ఉంటాయని వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఇలాంటివి చూసే 'ఓడలు బండ్లు .. బండ్లు ఓడలు అవుతాయ్' అన్న సామెత పుట్టుకొచ్చినట్లుంది.

గత ఎడిషన్‌లో రఫ్ ఆడించిన టీమ్‌లు ఈసారి కుదేలవుతున్నాయి. మొన్నటివరకు తక్కువగా అంచనా వేసిన మరికొన్ని జట్లు మాత్రం ఉరికే ఉత్సాహంతో ముందుకుసాగుతున్నాయి. 'మనదే కప్' అని ఇంకెన్నిసార్లు చెబుతారంటూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ జట్టే ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్‌లుగా నిలిచిన ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌కు కష్టకాలం తప్పడంలేదు. ఐపీఎల్‌లో రికార్డుల మీద రికార్డులు సాధించిన సన్‌రైజర్స్ పరిస్థితేంటో ప్రత్యక్షంగా చూస్తున్నాం. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ పడుతూ లేస్తూ ముందుకుసాగుతోంది. ఇక రాజస్థాన్ రాయల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరిస్థితి ఇందుకు భిన్నమేమీ కాదు.

ఆ మూడు మినహా..

ఐపీఎల్ 18వ సీజన్‌లో మూడు జట్లు మినహా మిగతావి కనీసం నాలుగు మ్యాచులు ఆడేశాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అయితే ఐదు మ్యాచులు ముగిశాయి. కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించి ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. దిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మాత్రమే మూడేసి మ్యాచులు ఆడాయి. అక్షర్ పటేల్ సారథ్యంలోని దిల్లీ (6) అనూహ్యంగా మూడింట్లో గెలిచి అగ్రస్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ (6) నాలుగింట్లో మూడు గెలిచి రెండులోకి దూసుకొచ్చింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (4) తొలి రెండు మ్యాచుల్లో గెలిచి జోష్ మీదుంది. గత మ్యాచ్‌లోనూ ఓడినా... ఈసారి ఆర్సీబీని తక్కువగా అంచనా వేసేందుకు వీల్లేదు. ఓపెనర్లతోపాటు మిడిలార్డర్ బలంగా తయారైంది. గత సీజన్ వరకు బౌలింగ్‌లో ఇబ్బందిపడిన ఆర్సీబీ స్ట్రాంగ్ అయింది. భువీ చేరికతో జోష్ హేజిల్‌వుడ్, యశ్ దయాళ్ కూడిన పేస్ విభాగం పటిష్ఠంగా తయారైంది. ఇక కెప్టెన్సీని మార్చిన పంజాబ్ కింగ్స్ అందుకు తగినట్లుగానే ఫలితం రాబడుతోంది. శ్రేయస్ అయ్యర్ ముందుండి జట్టును గెలిపిస్తున్నాడు. మూడు మ్యాచుల్లో రెండు విజయాలు నమోదు చేసిన పంజాబ్ ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

ఈ మూడు కిందనే..

ధోనీ నామస్మరణతో చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించింది. తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచి సీఎస్కే బోణీ కొట్టింది. ఆ తర్వాత హ్యాట్రిక్ కొట్టింది. కానీ అది ఓటముల్లో. ఇందులో చెపాక్ వేదికగా జరిగిన మ్యాచులూ ఉన్నాయ్. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో విఫలం కావడం ఆ జట్టుకు నష్టం చేసింది. ఇక ముంబయి అయితే బుమ్రా లేకపోవడంతో బౌలింగ్‌లో కాస్త వీక్‌గా అనిపించింది. బ్యాటింగ్‌లోనూ సూర్య, నమన్ ధిర్ మినహా.. మిగతా వారి నుంచి పెద్దగా పరుగులు రావడం లేదు. తిలక్, హార్దిక్ మ్యాచ్‌ను ముగించడంలో విఫలమవుతున్నారు. మూడు మ్యాచుల్లో తేలిపోయిన రోహిత్ శర్మ నాలుగో పోరులో బెంచ్‌కే పరిమితం కావడం గమనించాల్సిన విషయం. సన్‌రైజర్స్ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భారీ హిట్టర్లు ఉన్న జట్టు.. తొలి మ్యాచ్ మినహా మిగతావాటిల్లో కనీసం 200ం స్కోరు చేసేందుకూ ఇబ్బందిపడుతోంది. ఇక బౌలింగ్ సంగతి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. కెప్టెన్ పాట్ కమిన్స్ బ్యాటింగ్‌లో చూపిస్తోన్న దూకుడు.. బౌలింగ్‌లో కరవైంది. ఇక సీనియర్ పేసర్ షమీ వికెట్లు తీయడం పక్కనుంచి.. పరుగులు ఇవ్వడం ఎక్కువైంది. ముమ్మందు మ్యాచుల్లో కుదురుకొని ఆడకపోతే '2022' సీజన్ పరిస్థితి రిపీట్ కావడం ఖాయమనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. అప్పుడు కూడా సీఎస్కే, ముంబయి, సన్‌రైజర్స్ పాయింట్ల పట్టికలో చివరన నిలిచాయి.

# నూర్‌అహ్మద్‌పై తీవ్ర వ్యాఖ్యలు.. అశ్విన్ యూట్యూబ్ ఛానల్ వివరణ ఇదే

ఈ ఐపీఎల సీజన్‌లో ఎన్నో అంచనాలతో వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తోంది. ఇప్పటి వరకూ ఆడిన నాలుగింట్లో మూడు ఓడింది. ఇక జట్టు తరఫున కీలక బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపించడం లేదు. ఆ జట్టు తరఫున ఆకట్టుకుంటుంది మాత్రం స్పిన్నర్ నూర్ అహ్మదే (ఇప్పటి వరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. అయితే.. అతడిపై సొంత జట్టు ఆటగాడికి చెందిన యూట్యూబ్ ఛానల్ విమర్శలు చేసి వివాదంలో చిక్కుకుంది.




ఈ నెల 5న దిల్లీపై జరిగిన మ్యాచ్‌లో చెన్నై ఓడిపోయింది. ఈ సందర్భంగా రవిచంద్రన్ అశ్విన్ ) యూట్యూబ్ ఛానల్‌లో ఒక ప్యానలిస్టు మాట్లాడుతూ.. నూర్‌పై నోరుపారేసుకున్నాడు. అతడిని మెగా వేలంలో చెన్నై కొనుగోలు చేసి ఉండాల్సింది కాదని తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో అశ్విన్ ఛానల్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. చెన్నై మ్యాచ్‌ల కవరేజీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. "గత వారం రోజులుగా ఈ ఫోరమ్‌లో జరిగిన చర్చలను దృష్టిలో ఉంచుకుని.. ఈ సీజన్‌లో మిగతా సీఎస్కే మ్యాచ్‌ల కవరేజ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ఛానల్‌లో అతిథులు వ్యక్తపరిచిన అభిప్రాయాలకు అశ్విన్‌కు ఎలాంటి సంబంధం లేదు" అని ఆ ఛానల్ అడ్మిన్ వెల్లడించాడు.

అంతకుముందు ఇదే విషయంపై చెన్నై కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. "అతడికి ఒక ఛానల్ ఉందన్న విషయం నాకు తెలియదు. వాటిని నేను అనుసరించను" అంటూ వ్యాఖ్యానించాడు. ఇక వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిన చెన్నై.. తన తదుపరి పోరులో ఈ నెల 8న పంజాబ్‌తో ఆడేందుకు సిద్ధమవుతోంది.

# బుమ్రా వస్తున్నాడు.. మరి ముంబయి కథ మారేనా..?

ముంబయి బౌలింగ్ విభాగానికి ప్రధాన బలం జస్‌ప్రీత్ బుమ్రానే చురకత్తుల్లాంటి బంతులతో ప్రత్యర్థులెవరైనా సరే.. బెంబేలు పెట్టించే సత్తా అతడి సొంతం. అతడి బౌలింగ్‌ను ఎదుర్కొని క్రీజులో నిలవడం ఎంతటి బ్యాటర్లకైనా సవాలే. మరి అలాంటి బుమ్రా లేకుండానే ఈ సీజన్ ను ముంబయి ఇండియన్స్ ఆరంభించాల్సి వచ్చింది. గాయం నుంచి కోలుకొని పూర్తి ఫిట్‌నెస్‌తో ఈ పేసు గుర్రం తిరిగి జట్టులోకి వస్తున్న నేపథ్యంలో ముంబయి ఆటతీరు మెరుగుపడుతుందా..? ప్రత్యర్థులపై పైచేయి లభిస్తుందా..?

గత సీజన్‌లానే.. ఈసారి ఐపీఎల్‌ను ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శనతో ప్రారంభించింది. ఆడిన నాలుగింట్లో ఒక్కటే విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో చివరి నుంచి మూడో స్థానంలో ఉంది. మరి ఆ జట్టు స్టార్ పేసర్ బుమ్రా గాయం నుంచి కోలుకొని తిరిగి జట్టులోకి వస్తున్నాడు. ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. అతడి రాకతో ముంబయి బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారుతుందనడంలో ఏ సందేహం లేదు. ఆ జట్టు పేస్ భారాన్ని ఇప్పటివరకూ ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య మోస్తూ వచ్చారు. ఇప్పటివరకూ ఆ జట్టు తరఫున ఎక్కువ వికెట్లు (8) తీసిన బౌలర్‌గా కెప్టెన్ పాండ్యనే కొనసాగుతున్నాడు. ఇందులో లఖ్‌నవూపై తీసిన 5 వికెట్లు ఉన్నాయి. అయినప్పటికీ.. ఆ మ్యాచ్‌ను ముంబయి ఓడిపోయింది. ఇక అశ్వని కుమార్ అరంగేట్ర మ్యాచ్‌లోనే 4 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. ఆ తర్వాతి మ్యాచ్‌లో మూడు ఓవర్లు వేసి ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. మరి బుమ్రా జట్టులోకి వస్తే.. అశ్వని కుమార్‌ను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నాయి.

పవర్‌ప్లే పటిష్ఠం..

పవర్‌ప్లేలో ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ చాలా ఎఫెక్టివ్‌గా ఉంటారు. ఇప్పటివరకూ పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో బౌల్ట్ (64), చాహర్ (63) రెండు, మూడో స్థానాల్లో కొనసాగుతున్నారు. వీరికి బుమ్రా తోడైతే.. తొలి ఆరు ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడి చేయడం ముంబయికి తేలికవుతుంది. ఇక డెత్ ఓవర్లలోనూ బుమ్రా ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అతడి అద్భుతమైన యార్కర్లను అడ్డుకోవడం చాలా కష్టం.

ఆర్సీబీపై మంచి రికార్డే..

ఇక నేడు బెంగళూరుతో మ్యాచ్ కావడంతో.. ఆ జట్టుపై కూడా బుమ్రాకు మంచి రికార్డే ఉంది. గత ఏడాది వాంఖడే స్టేడియంలో బెంగళూరుపై అతడు సాధించిన 5 వికెట్ల (5/21) గొప్ప ప్రదర్శన మరవలేనిది. ఇప్పటివరకూ ఆ జట్టుతో బుమ్రా 19 మ్యాచ్‌లు ఆడి.. 7.45 ఎకానమీతో 29 వికెట్లు పడగొట్టాడు.




మరోసారి విజృంభిస్తే.. ఆర్సీబీని తక్కువ స్కోర్‌కే కట్టడి చేసే అవకాశం ఉంది. మరి ఆర్సీబీ ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ బుమ్రాను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ప్రణాళికలతో రావాలి. మరోవైపు బుమ్రా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తామని ఆర్సీబీ ఆటగాడు టిమ్ డేవిడ్ (%ుఅఎ ఇుఖజఅు%) వ్యాఖ్యానించాడు. గత సీజన్ వరకూ వీరిద్దరూ ముంబయి ఫ్రాంచైజీకే ఆడిన సంగతి తెలిసిందే.

ఇక ముంబయి తరఫున 2013 నుంచి బుమ్రా ఆడుతున్నాడు. ఇప్పటివరకూ 133 మ్యాచ్‌ల్లో 165 వికెట్లు పడగొట్టాడు. 2023లో ఒకసారి వెన్ను గాయంతో జట్టుకు దూరమయ్యాడు. మరోసారి ఇప్పుడు ఆరంభ మ్యాచ్‌లు ఆడలేదు. ఐపీఎల్‌లో ఆడేందుకు జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి బుమ్రాకు ఆమోదం లభించింది. ఆదివారం ఈ విషయాన్ని ముంబయి ఇండియన్స్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. వెన్ను సంబంధిత సమస్యలతో బాధపడిన బుమ్రా.. చివరిగా ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రేలియాతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఆడాడు. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లాండ్‌తో సిరీస్.. ఆపై ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఐపీఎల్‌లో ముంబయి తొలి నాలుగు మ్యాచ్‌లకు అందుబాటులో లేకుండా పోయాడు.

# బుమ్రా ఫస్ట్ బాల్‌ను సిక్స్ లేదా ఫోర్ కొడతాం: టిమ్ డేవిడ్

మూడు నెలల తర్వాత మైదానంలోకి దిగేందుకు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా () సిద్ధమవుతున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఇవాళ ముంబయి ఇండియన్స్ తలపడనుంది. అయితే, బుమ్రా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తామని ఆర్సీబీ ఆటగాడు టిమ్ డేవిడ్ ఇుఖజఅు%) వ్యాఖ్యానించాడు. గత సీజన్ వరకూ వీరిద్దరూ ముంబయి ఫ్రాంచైజీకే ఆడిన సంగతి తెలిసిందే.




"జస్‌ప్రీత్ బుమ్రా అద్భుతమైన యార్కర్లను అడ్డుకోవడం చాలా కష్టం. గొప్ప జట్లపైనా.. గొప్ప క్రికెటర్లతో మ్యాచ్‌లో నాణ్యమైన క్రికెట్ ఆడితే ఆ ఫీలింగ్ విభిన్నంగా ఉంటుంది. అత్యుత్తమంతోనే సవాల్ ఉండాలని కోరుకుంటా. ఈ మ్యాచ్ కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నా. టోర్నీలో పైకి వెళ్లాలంటే కఠినమైన ప్రత్యర్థులను అధిగమించాల్సిందే. జస్‌ప్రీత్ బుమ్రా ఆడతాడని భావిస్తున్నా. మేం ఎవరు అతడిని ఎదుర్కొన్నా తొలి బంతికే ఫోర్ లేదా సిక్స్ కొట్టేందుకు ప్రయత్నిస్తాం. అతడు మళ్లీ మైదానంలోకి దిగడం చాలా ఆనందంగా ఉంది. బుమ్రా రాకతో మ్యాచ్ మరింత రసవత్తరంగా మారనుంది. మళ్లీ ముంబయికి రావడం బాగుంది. ఇక్కడ నాకు చాలా జ్ఞాపకాలు ఉన్నాయి. చాలామంది మంచి స్నేహితులు ఉన్నారు. ఐపీఎల్ కొత్త సైకిల్‌లో ఇదొక ఆసక్తికరమైన అనుభవం" అని టిమ్ డేవిడ్ తెలిపాడు.

ముంబయికి కీలకం.. గెలిస్తే టాప్‌లోకి ఆర్సీబీ

ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ () నాలుగు మ్యాచులు ఆడింది. కేవలం ఒక్క విజయం మాత్రమే నమోదు చేసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు ఉండాలంటే ఇక నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాల్సిన పరిస్థితి. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాత్రం మూడు మ్యాచుల్లో రెండింట్లో విజయం సాధించి టాప్-4లో కొనసాగుతోంది. ఇప్పుడీ మ్యాచ్‌లో గెలిస్తే అగ్రస్థానానికి చేరుకుంటుంది. 'ఈసారి కప్ మనదే' అనే అభిమానుల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఆర్సీబీకి ఇదొక చక్కటి అవకాశం. ఇక బెంగళూరు ఓపెనర్లు ఫిల్ సాల్ట్ - విరాట్ కోహ్లీని బుమ్రా ఎలా ఎదుర్కొంటాడనేది కూడా ఆసక్తికరంగా మారనుంది.

# అందుకే వికెట్ దక్కాక 'నోట్‌బుక్ సంబరాలు': దిగ్వేశ్ రాఠి

ఐపీఎల్ 2025సీజన్‌లో వరుసగా రెండు మ్యాచుల్లోనూ జరిమానా ఎదుర్కొన్న క్రికెటర్ దిగ్వేశ్ రాఠి. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున బరిలోకి దిగి వికెట్ తీయగానే 'నోట్‌బుక్‌పై సంతకం' చేసినట్లుగా సంబరాలు నిర్వహించుకోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. మొదటిసారి రూ.12 లక్షలు పడగా.. రెండోసారి మ్యాచ్ ఫీజులో 50 శాతం వరకు జరిమానా పడింది. మూడు డీ మెరిట్ పాయింట్లు అతడి ఖాతాలోకి చేరాయి. అయితే, ఇలా సంబరాలు చేసుకోవడంపై రాఠి ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మంగళవారం లఖ్‌నవూ తలపడనుంది. ఈక్రమంలో రిషభ్ పంత్, సునీల్ నరైన్, నికోలస్ పూరన్‌తో కలిసి రాఠి సంభాషణ వీడియోను కేకేఆర్ షేర్ చేసింది. ఇందులో రాఠి తన సంబరాలపై వచ్చిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. బౌలింగ్‌లో తన మార్గదర్శి సునీల్ నరైన్ అని ఇప్పటికే దిగ్వేశ్ రాఠి వెల్లడించిన సంగతి తెలిసిందే.

సునీల్ నరైన్‌కు దిగ్వేశ్ రాఠిని నికోలస్ పూరన్ పరిచయం చేశాడు. అనంతరం పూరన్ మాట్లాడుతూ.."ఇప్పుడు నాకొక విషయం చెప్పాలి. అతడు (నరైన్) సంబరాలు చేసుకోడు. మరి నువ్వు ఎందుకు చేసుకుంటున్నావు?" అని అడిగాడు. దానికి స్పందిస్తూ 'నేను దిల్లీ నుంచి వచ్చాను' అని రాఠి సమాధానం ఇచ్చాడు. విరాట్ కోహ్లీ కూడా దిల్లీకి చెందిన క్రికెటరే. గతంలో విండీస్‌పై కోహ్లీ కూడా ఇలా 'సంతకం' సంబరాలు చేసుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ బాటలోనే తాను అన్నట్లుగా రాఠి సమాధానం ఇవ్వడం విశేషం. ఈ రిప్లయ్‌కు ముగ్గురూ నవ్వులు చిందించారు.

# ఐపీఎల్ రిపోర్ట్ కార్డ్: 15 రోజుల్లో ఓడలు బండ్లు.. బండ్లు ఓడలైనయ్

ఐపీఎల్ 2025 (%ఖూా% 2025) సీజన్‌లో కొత్త ఛాంపియన్‌ను చూస్తామా? పక్షం రోజులుగా జరిగిన మ్యాచులను చూస్తే పరిస్థితి అలాగే ఉంది. ఒక్కసారి టాప్-4లో నిలిచిన జట్లను చూస్తే నిజమేనేమోననిపిస్తుంది. మొన్నటివరకు ఈ జట్లను ఎవరూ పట్టించుకోలేదు. తొలి నాలుగులో 'ఆ మూడు' తప్పక ఉంటాయని వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఇలాంటివి చూసే 'ఓడలు బండ్లు .. బండ్లు ఓడలు అవుతాయ్' అన్న సామెత పుట్టుకొచ్చినట్లుంది.

గత ఎడిషన్‌లో రఫ్ ఆడించిన టీమ్‌లు ఈసారి కుదేలవుతున్నాయి. మొన్నటివరకు తక్కువగా అంచనా వేసిన మరికొన్ని జట్లు మాత్రం ఉరికే ఉత్సాహంతో ముందుకుసాగుతున్నాయి. 'మనదే కప్' అని ఇంకెన్నిసార్లు చెబుతారంటూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ జట్టే ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్‌లుగా నిలిచిన ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌కు కష్టకాలం తప్పడంలేదు. ఐపీఎల్‌లో రికార్డుల మీద రికార్డులు సాధించిన సన్‌రైజర్స్ పరిస్థితేంటో ప్రత్యక్షంగా చూస్తున్నాం. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ పడుతూ లేస్తూ ముందుకుసాగుతోంది. ఇక రాజస్థాన్ రాయల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరిస్థితి ఇందుకు భిన్నమేమీ కాదు.

ఐపీఎల్ 18వ సీజన్‌లో మూడు జట్లు మినహా మిగతావి కనీసం నాలుగు మ్యాచులు ఆడేశాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అయితే ఐదు మ్యాచులు ముగిశాయి. కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించి ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. దిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మాత్రమే మూడేసి మ్యాచులు ఆడాయి. అక్షర్ పటేల్ సారథ్యంలోని దిల్లీ (6) అనూహ్యంగా మూడింట్లో గెలిచి అగ్రస్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ (6) నాలుగింట్లో మూడు గెలిచి రెండులోకి దూసుకొచ్చింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (4) తొలి రెండు మ్యాచుల్లో గెలిచి జోష్ మీదుంది. గత మ్యాచ్‌లోనూ ఓడినా... ఈసారి ఆర్సీబీని తక్కువగా అంచనా వేసేందుకు వీల్లేదు. ఓపెనర్లతోపాటు మిడిలార్డర్ బలంగా తయారైంది.



# ట్రంప్ వచ్చే.. భారత ఇన్వెస్టర్లకు రూ.45లక్షల కోట్లు పాయే..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి భారత ఇన్వెస్టర్ల సంపద పెద్ద మొత్తంలో ఆవిరైపోయింది. మన దేశంలో సుమారు రూ.45.57 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కరిగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 20 నాటికి మన దేశంలో రూ.4,31,59,726 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉండేది. అది కాస్తా నేడు రూ. 3,86,01,961 కోట్లకు తగ్గింది. ఇన్వెస్టర్ల భయాలను, మార్కెట్ అస్థిరతను సూచించే విక్స్ సూచీ భారీగా పెరిగింది. ఉదయం 11.37 సమయానికి నిఫ్టీ 851 పాయింట్లు కోల్పోయి 22,052 వద్ద, సెన్సెక్స్ 2,638 పాయింట్లు పతనమై 72,744 వద్ద కొనసాగుతున్నాయి.

నేడు ఒక్కరోజే రూ.20 లక్షల కోట్లు..

సోమవారం ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద రూ. 20.16 లక్షల కోట్లు కరిగిపోయింది. సెన్సెక్స్ ఒక దశలో 5.22 శాతానికి పైగా పతనమైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల విలువ 4.5 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. టాటా స్టీల్, టాటా మోటార్స్ 10శాతానికి పైగా నష్టపోయాయి. ఇక ఎల్అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీ వంటి దిగ్గజ సంస్థల షేర్ల విలువ భారీగా పతనమైంది.

అబ్బో ఇవేం గణాంకాలు..

బీఎస్ఈ నమోదిత 725 కంపెనీల షేర్లు నేటి ట్రేడింగ్‌లో 52 వారాల కనిష్ఠాలను తాకాయి. వీటిల్లో భారత్ ఫోర్జ్, బాటా ఇండియా, బజాజ్ ఆటో, డాబర్ ఇండియా వంటివి ఉన్నాయి. అంతేకాదు.. ఏకంగా 517 కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌కు పడటం గమనార్హం.

రూపాయి విలువ కూడా పతనం..

నేడు మార్కెట్ సెషన్‌లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 19 పైసలు పతనమై రూ.85.63కు చేరింది. ప్రపంచ వాణిజ్య యుద్ధం తీవ్రమై.. అమెరికా-చైనా పరస్పరం భారీ మొత్తంలో పన్నులు విధించుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టారు. బుధవారం నాడు కేంద్ర బ్యాంకు నిర్ణయాలు వెలువడే అవకాశాలు ఉన్నాయి. వీటిపైనే రూపాయి భవిష్యత్తు ప్రయాణం ఆధారపడి ఉంది. ప్రస్తుత ప్రపంచ అస్థిర పరిస్థితుల్లో వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్ల మేరకు తగ్గించే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# అమ్మకాల సునామీ.. 2,226 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

ముంబయి: వాణిజ్య యుద్ధ భయాలు మార్కెట్లను కుదిపేశాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే.. చైనా సైతం 'ఢీ' అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోగా.. కుబేరుల సంపద ఆవిరైపోయింది. మెటల్ స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆరంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి పరిమితమైంది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది.



అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం 71,449.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,364.69) దాదాపు 4వేల పాయింట్ల నష్టంతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,425.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. రోజంతా నష్టాల్లోనే కదలాడిన సూచీ.. ఆఖర్లో కాస్త కోలుకుంది. చివరికి 2226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 21,743.65 కనిష్ఠాన్ని తాకి చివరికి 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.85గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగియడం గమనార్హం. టాటా స్టీల్ (7.73%), ఎల్అండ్‌టీ (5.78%), టాటా మోటార్స్ (5.54%), కోటక్ మహీంద్రా బ్యాంక్ (4.33%), ఇన్ఫోసిస్ (3.75%) చొప్పున ప్రధానంగా నష్టపోయయాయి. ట్రంప్ దెబ్బకు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ కూడా భారీగా దిగొచ్చింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3045 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

నిఫ్టీ మిడ్ క్యాప్ షేర్లు 3.63 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 3.88 శాతం చొప్పున నష్టపోయాయి. బ్యాంక్ నిఫ్టీ సైతం 3.19 శాతం నష్టపోయి 49,860 వద్ద ముగిసింది.

మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.14 లక్షల కోట్లు ఆవిరై రూ.389 లక్షల కోట్లకు చేరింది.

మార్కెట్ అస్థిరతను సూచించే ఇండియా విక్స్ విలువ ఏకంగా 66 శాతం మేర పెరగడం గమనార్హం.

రంగాల వారీగా చూసుకుంటే.. మెటల్, రియాలిటీ స్టాక్స్ ప్రధానంగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. మిగిలిన రంగాల షేర్లూ నష్టాలు చవిచూశాయి.

భారీగా పడిన ప్రపంచ మార్కెట్లు

గత వారం వాల్‌స్ట్రీట్‌లో భారీ అమ్మకాలతో నేడు ప్రపంచ మార్కెట్లు కూడా భారీగా నష్టపోయాయి. జపాన్ నిక్కీ 8.49 శాతం, సింగపూర్ స్ట్రెయిట్ టైమ్స్ 8 శాతం, హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్ 15.24 శాతం, దక్షిణ కొరియా కోస్పీ 5.89 శాతం చొప్పున నష్టపోయాయి. మన మార్కెట్లు 3 శాతం మేర క్షీణించాయి. యూరప్ మార్కెట్లూ 5 శాతం మేర నష్టాలతో ప్రారంభమయ్యాయి.

## జియో యూజర్లకు గుడ్‌న్యూస్.. 'అన్‌లిమిటెడ్' ఆఫర్ పొడిగింపు

ఐపీఎల్‌ను పురస్కరించుకుని ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించిన 'అన్‌లిమిటెడ్' ఆఫర్‌ను పొడిగించింది. 90 రోజుల ఫ్రీ జియో హాట్‌స్టార్, జియో ఫైబర్‌పై 50 రోజుల ఫ్రీ ట్రయల్ ఆఫర్ గడువును పెంచింది. మార్చి 31 వరకు మాత్రమే ఈ ప్రయోజనాలను అందిస్తామని రిలయన్స్ తొలుత ప్రకటించినా.. దాన్ని తాజాగా ఏప్రిల్ 15 వరకు పొడిగించింది. ఐపీఎల్ మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించేందుకు గానూ రిలయన్స్ జియో మార్చి 17న ఈ ఆఫర్‌ను ప్రకటించింది. ఎవరైతే రూ.299, అంతకంటే ఎక్కువ మొత్తంతో రీఛార్జి చేస్తారో వారికి 90 రోజుల పాటు జియో హాట్‌స్టార్‌ను ఉచితంగా అందిస్తామని తెలిపింది. మొబైల్ డివైజులతో పాటు టీవీల్లోనూ వీక్షించే సదుపాయం కల్పించింది. ప్రస్తుత కస్టమర్లతో పాటు కొత్తగా చేరే జియో కస్టమర్లకూ ఈ అవకాశం ఇచ్చింది. ప్రస్తుత కస్టమర్లు రూ.299తో రీఛార్జి చేసుకుంటే రోజుకు 1.5 జీబీ డేటాతో పాటు 100 ఎస్సెమ్మెస్‌లు, 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఇక అన్‌లిమిటెడ్ ఆఫర్‌లో భాగంగా జియో ఫైబర్ లేదా జియో ఎయిర్ ఫైబర్ కనెక్షన్ తీసుకునే వారికి 50 రోజుల ఫ్రీ ట్రయల్ ఆఫర్ అందిస్తోంది. వైఫై సేవలతో పాటు 800కు పైగా ఛానళ్లు, 11 ఓటీటీ యాప్స్‌ను పొందొచ్చు.

# ముంబైలో 100 MW బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్

100 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్( ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడానికి మహారాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్‌నుంచి ఆమోదం లభించిందని 'టాటా పవర్' ఈ రోజు(సోమవారం) తెలిపింది. రాబోయే రెండు సంవత్సరాలలో ముంబైలోని 10 వ్యూహాత్మకంగా ఉన్న ప్రదేశాలలో ఈ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టాటా పవర్..ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. అధునాతన 'బ్లాక్ స్టార్ట్' కార్యాచరణతో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్..గ్రిడ్‌లో అవాంతరాలు సంభవించినప్పుడు మెట్రో, ఆసుపత్రులు, విమానాశ్రయం, డేటా సెంటర్‌లతో సహా కీలకమైన మౌలిక సదుపాయాలకు విద్యుత్ సరఫరాను త్వరగా పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది. ఈ వ్యవస్థ పీక్ అవర్స్‌లో డిమాండ్‌కు అనుగుణంగా నగర విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుంది. మొత్తం 100 మెగావాట్ల వ్యవస్థను ముంబైలో వ్యూహాత్మకంగా ఉన్న 10 ప్రదేశాలలో ఏర్పాటు చేయడమే కాకుండా..లోడ్ కేంద్రాల దగ్గర, టాటా పవర్‌కు సంబంధించిన పవర్ సిస్టమ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా పర్యవేక్షణ, నియంత్రణ కలిగి ఉంటుంది. టాటా పవర్ ఒక ప్రముఖ ఇంటిగ్రేటెడ్ పవర్ కంపెనీ. ఇది 15.60 GW సామర్థ్యంతో వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది.

# పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంచిన కేంద్రం..



చమురు ధరలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ ని రూ.2 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెట్రో ధరల పెంపుపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ధరల్లో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేసింది. ఎక్సైజ్ డ్యూటీ పెరుగుదల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల్లో పెరుగుదల ఉండదని చమురు మార్కెటింగ్ కంపెనీలు సమాచారం ఇచ్చినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది.

కాగా.. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం పరస్పర సుంకాల కారణంగా ట్రేడ్ వార్ వస్తుందన్న ఆందోళనలు నెలకొన్నాయి. దాంతో అంతర్జాతీయ ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ తరుణంలో ఎక్సైజ్ సుంకం పెంపు చోటుచేసుకోవడం గమనార్హం. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినందున ఈ అదనపు భారాన్ని చమురు సంస్థలు సర్దుబాటు చేసుకుంటాయని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే.. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతుండటంతో స్థానికంగా ఉత్పత్తి అయ్యే ముడి చమురు, ఇంధన ఎగుమతులపై గత ఏడాది డిసెంబర్‌లో ప్రభుత్వం విండ్‌ఫాల్ ప్రాఫిట్ ట్యాక్స్‌ను తొలగించింది. దాంతో దేశీయ సంస్థలకు భారీ ఊరట లభించింది. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపైన, చమురు ఎగుమతులపై 2022 జులై 1 నుంచి విండ్ ఫాల్ ట్యాక్స్ విధిస్తున్నారు. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా 15 రోజులకోసారి పన్నును సవరిస్తున్నారు. ఎగుమతుల వల్ల కంపెనీలు అదనపు లాభాలు పొందుతున్న నేపథ్యంలో ఈ ట్యాక్స్‌ను కొత్తగా తీసుకొచ్చారు.

# 52 వారాల కనిష్ఠానికి రిలయన్స్.. టాటా మోటార్స్ షేర్లు ఢమాల్

భారీ పతనం.. మునుపెన్నడూ చూడని ఉత్పాతం.. బ్లాక్ మండే.. ఇలా నేటి మార్కెట్ పరిస్థితిని ఎలా వర్ణించినా తక్కువే. ట్రంప్ టారిఫ్‌ల రూపంలో నొక్కిన ప్యానిక్ బటన్‌కు.. ప్రపంచ దేశాల మార్కెట్లు విలవిల్లాడుతున్నాయి. వాణిజ్య యుద్ధం, మాంద్యం భయాలతో మార్కెట్లు షేక్ అవుతున్నాయి. మన మార్కెట్లూ అదే బాటలో పయనిస్తున్నాయి. దీంతో ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పతనం అవుతున్నాయి. రిలయన్స్, టాటా మోటార్స్ షేర్లూ భారీగా నష్టపోయాయి.




52 వారాల కనిష్టానికి రిలయన్స్

ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు నేడు భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇంట్రాడేలో 7.4 శాతం నష్టంతో కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ఠానికి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో రూ.1,115 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో నష్టాల కారణంగా రూ.2.26 లక్షల కోట్ల మార్కెట్ విలువ కోల్పోయింది.

టాటా మోటార్స్

అమెరికాలోకి దిగుమతి అయ్యే ఆటోమొబైల్ ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించిన రోజే టాటా మోటార్స్ షేర్లు కుంగాయి. ఈక్రమంలో టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ అమెరికాకు ఎగుమతులను నిలిపివేసిందన్న వార్తలతో నేడు భారీగా పతనమయ్యాయి. ఇంట్రాడేలో 10 శాతం మేర క్షీణించి రూ.552 వద్ద లోయర్ సర్క్యూట్‌ను తాకాయి.

ట్రెంట్ 19 శాతం డౌన్

టాటాలకు చెందిన రిటైల్ సంస్థ ట్రెంట్ షేర్లు కూడా భారీగా పతనం అయ్యాయి. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 19.2 శాతం పతనమై రూ.4,491 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. 2020 మార్చి తర్వాత కంపెనీ షేర్లు ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. క్యూ4కు సంబంధించి బలహీన అంచనాలు, అనలిస్టుల నుంచి బేరిష్ కామెంటరీకి తోడు.. మార్కెట్లలో భారీ పతనం కూడా తోడవడంతో షేర్లు భారీగా కుంగాయి.

టాటా గ్రూపునకు చెందిన టీసీఎస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, ట్రెంట్ కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడి కారణంగా ఉమ్మడిగా రూ.1.28 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి.

నాల్కో, భారత్ ఫోర్జ్, ప్రీమియర్ ఎనర్జీస్, టాటా టెక్నాలజీస్, కేపీఐటీ టెక్నాలజీస్, ఎల్అండ్‌టీ, ఎన్ఎండీసీ వంటి స్టాక్స్ 52 వారాల కనిష్ఠాన్ని తాకాయి.

మరిన్ని కథాలు

10 సెకన్లలో రూ.20లక్షల కోట్లు ఉఫ్.. మార్కెట్లకు ఎందుకింత 'బ్లడ్‌బాత్'..?

ఏమిటీ 1987 బ్లాక్ మండే.. మార్కెట్లు ఎందుకు గజగజలాడుతున్నాయి..?

ట్రంప్ వచ్చే.. భారత ఇన్వెస్టర్లకు రూ.45లక్షల కోట్లు పాయే..!

మార్కెట్లకు బ్లాక్ మండే.. సెన్సెక్స్ 3000 పాయింట్లు డౌన్

యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# మేం భయపడడం లేదు.. పృథ్వీరాజ్‌కు నోటీసులపై స్పందించిన తల్లి

మలయాళ దర్శకుడు, నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు ఆదాయపన్ను శాఖ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై తాజాగా ఆయన తల్లి మల్లిక సుకుమారన్ స్పందించారు. తాము భయపడడం లేదన్నారు. ఈ విషయంలో మమ్ముట్టి తమకు మద్దతుగా నిలిచారని తెలిపారు.

"నా కుమారుడు ఏ తప్పు చేయలేదు. వేం దర్యాప్తునకు సిద్ధంగా ఉన్నాం. భయపడడం లేదు. ఈ విషయంలో మాకు మద్దతు ఇస్తోన్న వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను. ముఖ్యంగా మమ్ముట్టి మాకు ధైర్యాన్నిస్తున్నారు. ఆయన ప్రస్తుతం చెన్నైలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ వార్తలను చూసి 'అన్నీ సర్దుకుంటాయి' అని మెసేజ్ పంపారు. ఆ సందేశం చూడగానే నాకు కన్నీళ్లు వచ్చాయి. పృథ్వీరాజ్ కంటే మమ్ముట్టి ఎంతో ప్రముఖుడు. అయినప్పటికీ ఆయన మాకోసం సమయం తీసుకొని మాకు మెసేజ్ చేశారు. అది ఆయన గొప్పతనం" అని తెలిపారు.



పృథ్వీరాజ్ దర్శకత్వంలో మోహన్‌లాల్ నటించిన 'ఎల్2-ఎంపురాన్' చిత్రం గత నెల 27న విడుదలైంది. అప్పటినుంచి ఈ సినిమాను పలు వివాదాలు వెంటాడుతున్నాయి. ఇటీవల ఈ దర్శకుడికి ఆదాయపన్నుశాఖ ఈ-మెయిల్ ద్వారా నోటీసు పంపింది. అందులో నాలుగు చిత్రాలకు సహ నిర్మాతగా వ్యవహరించినప్పుడు పొందిన ఆదాయానికి సంబంధించి వివరాలు కోరింది. దాంతోపాటు గోల్డ్, జనగణమన, కడువా సినిమాల్లో నటించినందుకు పారితోషికం తీసుకోకుండా సహ నిర్మాత అనే ప్రాతిపదికన రూ.40 కోట్ల వరకు ఆదాయం పొందారని, 29వ తేదీ లోగా ఈ మూడు సినిమాల ఆదాయం గురించి లెక్కలు సమర్పించాలని ఆదేశించింది.

# రూమర్స్‌కు చెక్... మోహన్‌లాల్ కొత్త చిత్రం విడుదల తేదీ ఇదే

మోహన్‌లాల్ హీరోగా తరుణ్‌మూర్తి తెరకెక్కించిన చిత్రం 'తుడరుమ్'. ఈ ఏడాది జనవరిలో విడుదల కావాల్సిన ఈ చిత్రం కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయింది. దీంతో మే వరకూ ఈ సినిమా విడుదల కాదని సోషల్ మీడియాలో రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా వాటికి ఫుల్‌స్టాప్ పెడుతూ మోహన్‌లాల్ ఓ పోస్ట్ పెట్టారు.

'మీరందరూ ఎన్నో రోజుల నుంచి 'తుడరుమ్' విడుదల విషయంలో రూమర్స్ వింటున్నారు. అవేవీ నిజం కాదు. ఈ సినిమా విడుదల సమయం వచ్చేసింది. ఏప్రిల్ 25న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది' అని పేర్కొన్నారు. ఇందులో మోహన్‌లాల్ సరసన శోభన (%ూప్రశీఎఖఅఖ%) కథానాయికగా నటించారు. ఈ అగ్ర హీరో ఇందులో ట్యాక్సీ డ్రైవర్‌గా, మరోవైపు ఓ సాధారణ భర్తగా కనిపించనున్నారు. ఓ కారు, కుటుంబం చుట్టూ ఈ సినిమా కథ తిరగనున్నట్లు ఇటీవల విడుదలైన ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.



ప్రస్తుతం మోహన్‌లాల్ నటించిన 'ఎల్2-ఎంపురాన్' థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ ఏడాదిలో అత్యధిక వసూళ్లు సాధించిన మలయాళం సినిమాగా రికార్డు నెలకొల్పిన విషయం తెలిసిందే. దీంతో తుడరుమ్‌పై అంచనాలు మొదలయ్యాయి.

# ఆ విషయంలో 'దేవర'ను బీట్ చేసిన రామ్ చరణ్ 'పెద్ది'..

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. తాజాగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడీ వీడియో టాలీవుడ్‌లో రికార్డు నెలకొల్పింది. 24 గంటల్లోనే 30 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకొని టాప్‌లో నిలిచింది. విడుదలైన కొన్ని నిమిషాల్లోనే యుూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచింది పెద్ది గ్లింప్స్. 21 గంటల్లో 30.8 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. దీంతో ఇప్పటివరకూ టాప్‌లో ఉన్న దేవర, పుష్ప2 రికార్డులను దాటేసింది. ఈ విషయాన్ని చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇక వీడియోకు వస్తోన్న స్పందన చూస్తుంటే తనతో పాటు చిత్రబృందమంతా ఎంతో ఆనందపడుతోందని రామ్ చరణ్ ( అన్నారు.

అత్యధిక వ్యూస్ సాధించిన గ్లింప్స్ ఇవే..

పెద్ది (30.8 మిలియన్లు)

దేవర (26.17 మిలియన్లు)

గుంటూరు కారం (20.98 మిలియన్లు)

పుష్ప2 (20.45 మిలియన్లు)

ది ప్యారడైజ్ (17.12 మిలియన్లు)



హిందీలో రామ్‌చరణ్ డబ్బింగ్..

ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. నేడు దీని హిందీ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అందులో తన పాత్రకు రామ్‌చరణ్ స్వయంగా డబ్బింగ్ చెప్పారు. క్రీడా నేపథ్యంలో సాగే కథ ఇది. పెద్ది పాత్రలో రామ్‌చరణ్ బ్యాట్ పట్టుకుని చేసిన సందడి, ఆయన కొట్టిన షాట్, ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దీనిపై చేస్తోన్న రీల్స్ కూడా నెట్టింట సందడి చేస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

# సుకుమార్‌తో ఎన్టీఆర్.. క్యాప్షన్‌తో ఆకట్టుకున్న హీరో

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ సుకుమార్‌ల క్యూట్ ఫొటో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. సుకుమార్ భార్య తబిత ఈ పిక్‌ను తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'తారక్‌కు ప్రేమతో' అని క్యాప్షన్ పెట్టి ఈ హీరోను ట్యాగ్ చేశారు. ఈ స్క్రీన్‌షాట్‌ను పంచుకున్న ఎన్టీఆర్ దానికి అదిరిపోయే క్యాప్షన్ ఇచ్చారు. 'నన్ను ఎప్పుడూ వెంటాడే ఓ ఎమోషన్' అంటూ సుకుమార్ ఐడీని ట్యాగ్ చేశారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాన్నకు ప్రేమతో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఇందులోని డైలాగునే తారక్ ఈ ఫొటోకు క్యాప్షన్‌గా పెట్టడం అందరినీ ఆకర్షిస్తోంది.



ప్రస్తుతం ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. 'దేవర'తో విజయాన్ని అందుకున్న ఆయన 'వార్ 2'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్నారు. హృతిక్ రోషన్‌తో కలిసి నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఒక పాట మినహా చిత్రీకరణ పూర్తయింది. మరోవైపు ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలోనూ ఓ సినిమా రానుంది. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకూ చూడని విభిన్న కథతో ఆ సినిమా రూపొందుతోందని నిర్మాత ఇటీవల తెలిపారు. అందరి అంచనాలకు మించి వసూళ్లు చేస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసే అవకాశం ఉందన్నారు.

# పూరి సినిమాలో టబు?

ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కించనున్న కొత్త చిత్రంలో సీనియర్ నటి టబు నటించనున్నారా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానమే వినిపిస్తోంది. ముంబయిలో పూరి జగన్నాథ్ ఇటీవలే టబుని కలిసి కథ, పాత్రల గురించి చర్చించినట్టు తెలిసింది.

ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కించనున్న కొత్త చిత్రంలో సీనియర్ నటి



టబు నటించనున్నారా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానమే వినిపిస్తోంది. ముంబయిలో పూరి జగన్నాథ్ ఇటీవలే టబుని కలిసి కథ, పాత్రల గురించి చర్చించినట్టు తెలిసింది. పూరి కొత్త చిత్రం విజయ్ సేతుపతి ( కథానాయకుడిగా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులోని ఓ కీలక పాత్ర కోసమే టబుని ( సంప్రదించారు పూరి. ఆమె అంగీకారం తెలిపినట్టు సమాచారం. 'అల... వైకుంఠపురములో' తర్వాత టబు తెలుగులో చేయనున్న చిత్రమిదే. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానున్న దృష్ట్యా నటీనటుల ఎంపికకు సంబంధించి కసరత్తులు సాగుతున్నట్టు తెలుస్తోంది.



# పోరాటంతో మొదలు..

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందనున్న పాన్ ఇండియా సినిమా 'ది ప్యారడైజ్' ఎస్ఎల్వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమా ఈనెల మూడో వారం నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ తొలి షెడ్యూల్‌లో భాగంగా నానితో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు సమాచారం.

దీనికోసం భాగ్యనగరంలోనే ఓ ప్రత్యేక సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇది హైదరాబాద్ కేంద్రంగా సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథాంశంతో ముస్తాబు కానుంది ఇందులో నాని మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో.. వినూత్నమైన లుక్‌తో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 26న థియేటర్లలోకి రానుంది.

# కథనే నమ్మే నటిని నేను

జానర్ ఏదైనా.. కంటెంట్ ఉన్న చిత్రాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని అంటోంది



బాలీవుడ్ నాయిక నుస్రత్ భరుచా. మరికొద్దిరోజుల్లో 'ఛోరీ 2' సినిమాతో ఓటీటీ వేదికగా సత్తా చాటడానికి సన్నద్ధమవుతున్న కథానాయికీమె. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "ఈ చిత్రంలో ఒక హిట్ పాట లేదు. సినిమాను మార్కెట్ చేయడానికి ఉపయోగపడే ట్రిక్కులు ఏమీ లేవు. అయినా మేము కథను నమ్మే ఈ సినిమా కోసం ముందడుగు వేశాం. మంచి చిత్రం తీయడమే మా ఉద్దేశ్యం. సామాజిక సందేశంతో కూడిన స్వచ్ఛమైన హారర్ చిత్రమిది. నా కెరీర్ ప్రారంభించినప్పటి నుంచీ జానర్ ఏదైనా కథను మాత్రమే నమ్మే నటిని నేను. ప్రస్తుతం బాలీవుడ్‌లో హారర్ చిత్రాలు బాగా పనిచేస్తున్నాయి. సరైన సమయంలోనే 'ఛోరీ 2' సినిమా వస్తున్నందుకు సంతోషంగా ఉంద"ని చెప్పుకొచ్చింది.

# వృద్ధులకు ఇంటి భద్రత




పెద్ద ప్రమాదాలే కానక్కర్లేదు. దుప్పటి కాళ్లకు తగిలి పడటం, తడి గచ్చు మీద జారటం వంటి చిన్న చిన్న ప్రమాదాలతోనూ వృద్ధులకు ఎముక విరగొచ్చు. ఇది తీవ్ర సమస్యలకూ దారితీయొచ్చు, దీర్ఘకాలం వైకల్యానికి గురి చేయొచ్చు. కింద పడిపోయే ముప్పు వయసుతో పాటు పెరుగుతూ వస్తుండటం గమనార్హం. 65 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసువారిలో ఏటా ప్రతి నలుగురిలో ఒకరు కింద పడుతున్నారని అంచనా. అయితే దీన్ని చాలావరకు నివారించుకోవచ్చు. ఇంట్లో కొద్దిపాటి మార్పులు, జాగ్రత్తలు తీసుకోవటం ఎంతో మేలు చేస్తాయి.

ఇంట్లో అడ్డంకులు లేకుండా చూడటం

వృద్ధులు కింద పడితే తీవ్ర గాయాలకు దారితీసే ప్రమాదముంది. కాబట్టి కాళ్లకు అడ్డుపడే వస్తువులేవీ లేకుండా చూసుకోవాలి. ఆటబొమ్మల వంటివి చిందర వందరగా పడేయొద్దు. టేబుళ్లు, కుర్చీలను ఒక పక్కకు సర్దాలి. తివాచీల అంచులను పైకి లేవకుండా టేపుతో అంటించాలి.

వృద్ధులు గాయాల పాలయ్యే చోట్లలో అతి ముఖ్యమైంది బాత్రూమ్. చాలామంది కూర్చుంటున్నప్పుడో, లేస్తున్నప్పుడో కింద పడుతుంటారు. చేత్తో పట్టుకోవటానికి గోడలకు రాడ్లు, బార్స్ బిగిస్తే దీన్ని నివారించు కోవచ్చు. అనువైన టాయ్‌లెట్ సీట్లను అమర్చాలి. జారిపోని మ్యాట్లను వాడుకోవాలి.

హ్యాండ్‌రెయిల్స్, ర్యాంప్‌లు

వృద్ధులు ఇంట్లో తేలికగా కదలటానికి హ్యాండ్‌రెయిల్స్ బిగించాలి. చక్రాల కుర్చీ వాడుతున్నట్టయితే ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా వీధి గుమ్మం, బాత్రూమ్ గడపల వద్ద వీటిని ఏర్పాటు చేస్తే సులభంగా వెళ్లి రావటానికి వీలుంటుంది.

వంటగది అనువుగా

ముఖ్యమైన వస్తువులను వృద్ధులకు అందుబాటులో ఉండే చోట్ల పెట్టాలి. వంటగదిని వాడుకోవటానికి అనువుగా సిద్ధం చేయాలి. డబ్బాలు, సీసాల మీద కాగితం అతికించి వంట సామగ్రి పేర్లు రాయాలి. లోపల ఎప్పుడూ లైటు వేసి ఉంచాలి. కింద అడ్డంకులేవీ లేకుండా చూసుకోవాలి.

కింది ఫ్లోర్‌లో పడకగది

డ్యూప్లెక్స్ ఇళ్లలో నివసిస్తున్నట్టయితే కింది ఫ్లోర్‌లో వృద్ధుల పడకగది ఏర్పాటు చేయాలి. లేకపోతే రోజంతా చాలాసార్లు మెట్లు ఎక్కి దిగాల్సి వస్తుంది. ఇది చాలా ఇబ్బంది కలిగిస్తుంది. కింది ఫ్లోర్‌లో పడకగది ఏర్పాటు చేస్తే భద్రతా మెరుగవుతుంది. అత్యవసర సమయాల్లో త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లటానికీ వీలవుతుంది.

ఇల్లు ప్రకాశవంతం

ఇంట్లో మసక మసకగా వెలిగే లైట్లు వృద్ధులకు ఇబ్బంది కలిగిస్తాయి. వస్తువులు సరిగా కనిపించవు. దీంతో కింద పడే ముప్పు పెరుగుతుంది. కాబట్టి మంచి వెలుగునిచ్చే లైట్లు బిగించుకోవాలి. పడకగదిలో బెడ్ లైటు తప్పనిసరి. బాత్రూమ్‌కు వెళ్లే దారిలోనూ లైటు వేసి ఉంచాలి. మోషన్ సెన్సింగ్ బల్బులైనా ఏర్పాటు చేయొచ్చు. ఇవి మనిషి కదలికలను గుర్తించగానే వెలుగుతాయి. దారి స్పష్టంగా కనిపిస్తుంది.

తరచూ మరమ్మతులు

ఇంట్లో అవసరమైన మరమ్మతులను వాయిదా వేయొద్దు. ఇవి మన భద్రతకే కాదు ఇంటి జీవకాలం పెరగటానికీ తోడ్పడతాయి. హ్యాండ్‌రెయిల్స్, గ్రాబ్ బార్స్, గచ్చు వంటి వాటిని నిశితంగా గమనించాలి. దెబ్బతింటే మార్చి, కొత్తవి బిగించాలి. ఇంటి చుట్టుపక్కల గానీ బాత్రూమ్‌లో గానీ నల్లా లీక్ అవుతుంటే వెంటనే మరమ్మతు చేయించాలి.

# కళ్ల కింద బ్యాగులా?

కళ్ల కింద ఉబ్బు చాలామందిలో చూస్తుంటాం. దీన్ని కళ్ల కింద సంచులుగానూ భావిస్తుంటారు. నిద్రలేమి, అలర్జీలు, ఉప్పు పదార్థాలు, పొగ తాగటం వంటివెన్నో వీటికి కారణమవుతుంటాయి. సాధారణంగా అక్కడ ద్రవాలు పోగుపడటం వల్ల ఇవి తలెత్తుతుంటాయి. కొన్ని చిట్కాలతో వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయొచ్చు.



అన్నింటికన్నా తేలికైనది చల్లదనంతో అదమటం. శుభ్రమైన రుమాలును చల్లటి నీటిలో తడిపి, గట్టిగా పిండాలి. దాన్ని కళ్ల మీద పెట్టుకొని, కొద్ది నిమిషాల సేపు నెమ్మదిగా అదమాలి. అయితే దీన్ని కూర్చున్నప్పుడే చేయాలి. పడుకొని చేయొద్దు. మరింత చల్లగా ఉండాలంటే రుమాలును ఫ్రిజ్‌లో లేదా డీప్ ఫ్రీజర్‌లో పెట్టి, అదమొచ్చు.

కొన్నిసార్లు మరింత ఎక్కువగా నీరు తాగటమూ పరిష్కారం చూపొచ్చు. ఒంట్లో నీటిశాతం తగ్గినప్పుడు శరీరంలోని కణాలు, కణజాలాలు తమ అవసరాల కోసం నీటిని నంగ్రహించి, పట్టి ఉంచటానికి ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలో ఉబ్బు తలెత్తొచ్చు. నీళ్లు తాగితే కణాలు నిల్వ చేసుకున్న నీటిని వదిలేస్తాయి.

టీ బ్యాగులను కాసేపు గోరువెచ్చటి నీటిలో ఉంచి, పూర్తిగా చల్లబడ్డాక కళ్ల మీద పెట్టుకోవటమూ మేలు చేస్తుంది. టీలోని కెఫీన్ రక్తనాళాలు సంకోచించేలా చేసి, ఉబ్బు తగ్గటానికి తోడ్పడుతుంది. దోసకాయ ముక్కలను కళ్ల మీద పెట్టుకున్నా మంచిదే. వీటిల్లోని వాపు నివారణ గుణం ఉబ్బు తగ్గేలా చేస్తుంది.

ఉప్పులోని సోడియం రక్తనాళాల్లోకి నీటిని లాక్కొని, పెద్దగా అయ్యేలా చేస్తుంది. కాబట్టి ఆహారంలో ఉప్పు తగ్గించుకోవటం ద్వారా కళ్ల కింద క్యారీబ్యాగుల పని పట్టొచ్చు.

అలర్జీలతోనూ కళ్ల కింద ఉబ్బు తలెత్తొచ్చు. కాబట్టి అలర్జీతో బాధపడేవారు కారకాలను గుర్తించి, వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నించాలి.

# చిన్నప్పుడు కూర్చుంటే పెద్దయ్యాక గుండెజబ్బు


చదువుల పేరుతో పిల్లలను గంటల కొద్దీ కూర్చోబెడుతున్నారా? లేదూ పిల్లలు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోయి బయటి లోకాన్ని మరచిపోతున్నారా? అయితే పెద్దయ్యాక జబ్బుల ముప్పు కొని తెచ్చుకుంటున్నట్టే. బాల్యంలో ఎక్కువసేపు కదలకుండా కూర్చొనేవారికి పెద్దయ్యాక గుండెపోటు, పక్షవాతం ముప్పు పెరుగుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ ఈస్టర్న్ ఫిన్‌లాండ్ అధ్యయనం హెచ్చరిస్తోంది. బరువు, రక్తపోటు మామూలుగానే ఉన్నా ఈ సమస్యలు తలెత్తే అవకాశం ఉండటం గమనార్హం. 90ల్లో ఆరంభించిన అధ్యయనం ద్వారా పరిశోధకులు ఈ విషయాన్ని గుర్తించారు. ముందుగా 11 ఏళ్ల వయసులో ఏడు రోజుల పాటు పిల్లల కదలికలను లెక్కించారు. అనంతరం 15 ఏళ్లు, 24 ఏళ్ల వయసులోనూ తిరిగి గణించారు. అలాగే ఎకోకార్డియోగ్రామ్‌తో 17, 24 ఏళ్ల వయసులో గుండె ఎడమ జఠరిక ఎత్తునూ పరిశీలించారు. పిల్లలు 11 ఏళ్ల వయసులో రోజుకు సగటున 362



నిమిషాలు, 15 ఏళ్లలో 474 నిమిషాలు, 24 ఏళ్లలో 531 నిమిషాల సేపు కదలకుండా ఉంటున్నట్టు గుర్తించారు. అంటే 11 నుంచి 24 ఏళ్ల మధ్యలో కదలకుండా కూర్చొనే సమయం సగటున రోజుకు 169 నిమిషాలు పెరిగిందన్నమాట. ఈ సమయం పెరుగుతున్నకొద్దీ ఎడమ జఠరిక ద్రవ్యరాశీ పెరుగుతున్నట్టు తేలింది. ఇలా గుండె పెరిగినవారికి ఏడేళ్ల కాలంలో గుండెజబ్బు, పక్షవాతం, మరణం ముప్పులు రెండింతలు ఎక్కువవుతున్నట్టు గతంలో పెద్దవారి మీద చేసిన అధ్యయనం పేర్కొంటోంది. కాబట్టి పిల్లలను వీలైనంత వరకు చురుకుగా ఉండేలా ప్రోత్సహించాలని పరిశోధకులు సూచిస్తున్నారు.

# క్యాన్సర్ కణాలు ఎందుకు విస్తరిస్తాయి?

తొలిదశ రొమ్ముక్యాన్సర్ ఇతర భాగాలకు విస్తరిస్తుందో, లేదో అంచనా వేసే వరికరాన్ని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా సాన్‌డీగో పరిశోధకులు రూపొందించారు. ఇది కణితి కణాలు ఎంత దగ్గరగా అతుక్కున్నాయో అనేది గుర్తిస్తుంది. అంతగా అతుక్కోని కణాలు ఇతర భాగాలకు విస్తరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పరికరం క్యాన్సర్ ముదరకుండా చూసుకోవటానికి, మరింత మెరుగైన చికిత్సలను నిర్ణయించటానికి తోడ్పడగలదని భావిస్తున్నారు. ఇంతకీ ఇదెలా పనిచేస్తుంది? ఇది కణితి కణాలను ద్రవాలతో నిండిన సూక్ష్మ గదుల్లోంచి బలంగా నెడుతుంది. ఇలా గదుల గోడలకు అతుక్కునే సామర్థ్యాన్ని బట్టి కణాలను వేరు చేస్తుంది. వేర్వేరు దశల్లో రొమ్ము క్యాన్సర్లు గలవారి నుంచి సేకరించిన కణాలతో దీన్ని పరీక్షించగా ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. తీవ్రమైన క్యాన్సర్ కణాలు బలంగా అతుక్కొని ఉండటం లేదని, అంత తీవ్రం కాని క్యాన్సర్ కణాలు బలంగా అతుక్కొని ఉంటున్నాయని తేలింది. అంటే



క్యాన్సర్ కణాల జిగురుదనంతో ఏది తీవ్రమైందో తెలుసుకోవటమే కాకుండా, ఇతర భాగాలకు విస్తరించే అవకాశాన్నీ గుర్తించే వీలుండటం విశేషం. ఈ పద్ధతితో జబ్బు నిర్ధరణ సామర్థ్యాలను మెరుగుపరచుకుంటే కణితుల తీరును బట్టి ఆయా వ్యక్తులకు అనుగుణమైన చికిత్సలను నిర్ణయించుకోవటానికీ తోడ్పడగలదని పరిశోధకులు చెబుతున్నారు. సాధారణంగా క్షీరనాళాల్లో తలెత్తే రొమ్ము క్యాన్సర్ అక్కడికే పరిమితమవుతుంది. కానీ కొందరిలో రొమ్ము లోపలి కణజాలానికీ విస్తరించి, ప్రాణాంతకంగా పరిణమిస్తుంటుంది. ఇలాంటి క్యాన్సర్ గలవారిలో ఎవరికి తీవ్రమైన చికిత్స చేయాలి? ఎవరికి మామూలు చికిత్స ఇవ్వాలి? అనేది తెలుసుకోవటానికి శాస్త్రవేత్తలు, వైద్యులు చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారు. తాజా అధ్యయనంతో ఒక మార్గం లభించినట్టయ్యింది.

# మర్దన తీరే వేరు

అభ్యంగనం, మర్దన (మసాజ్) ఒకటేనని చాలామంది భావిస్తుంటారు. నిజానికి రెండూ వేర్వేరు. శరీరానికి నున్నితంగా.. నెమలి ఈకతో రాసుకున్నంత



మృదువుగా నూనెను రాసుకోవటం అభ్యంగనంలో కీలకమైన విషయం. అదే మర్దనలో ఒత్తిడిని కలగజేయటం ప్రధానం. ఖాళీ చేతులతో గానీ పొడులతో గానీ ఆయా భాగాలను బలంగా రుద్దుతూ మర్దన చేస్తారు. ఇవి రెండూ ఉపయోగకరమే. దేని ప్రయోజనం దానిదే. ఇది ఒక విధానమే తప్ప జబ్బులను తగ్గించేది కాదు.

మర్దనను ఉద్వర్తనమని అంటారు. ఇది రెండు రకాలు. ఒకటి– ఒత్తిడిని తట్టుకోలేనివారికి తేలికగా చేసేది. రెండు– ఒత్తిడిని తట్టుకునేవారికి బలంగా చేసేది. మర్దన రోజూ చేయరాదు. పక్షానికో, నెలకో ఒకసారి చేయాలి. ఎక్కువసేపు కదలకుండా కూర్చునేవారికిది బాగా ఉపయోగపడుతుంది. దీన్ని ఖాళీ చేతులతోనే చేస్తారు. అవసరాన్ని బట్టి ఉలవలు, త్రిఫల, గంధం, తుంగముస్తెలు, వట్టివేళ్ల వంటి వాటి పొడిని వస్త్రగాలితం చేసి మర్దనకు ఉపయోగిస్తారు. సాధారణంగా చేతులను పైనుంచి కిందికి రుద్దుతూ చేస్తారు. కొందరికి కింది నుంచి పైకి రుద్దుతారు కూడా. వ్యతిరేక దిశలో మర్దన చేస్తే అవాంఛిత రోమాలు పోతాయి. అందువల్ల అందంగా కనిపిస్తారు. వెంట్రుకలు ఉన్నా కూడా వాలిపోయి ఉంటాయి. పైకి అంతగా కనిపించవు. కేవలం పొడిని మాత్రమే వాడితే రూక్ష ఉద్వర్తనం అంటారు. శరీర తత్వాన్ని బట్టి పొడులకు కాస్త నూనె, నెయ్యి కూడా కలిపితే స్నిగ్ధ ఉద్వర్తనం అవుతుంది.

# బాల బరువు భారమే

వయసు మీద పడటం ఎప్పటి నుంచి మొదలవుతుందో తెలుసా? తల్లి కడుపులో నలుసు పడినప్పటి నుంచే! ఆరోగ్యంగా ఉండటం, త్వరగా వృద్ధాప్యం ముంచుకురాకుండా చూసుకోవటంలో చాలా అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్నప్పటి నుంచే తగినంత నీరు తాగటం, ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవటం, పోషకాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వంటివన్నీ ముఖ్యమే. పిల్లల్లో ఊబకాయం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇది మరింత అవసరం కూడా.

పిల్లల ఆరోగ్యం, రోజువారీ వ్యవహారాలను ఊబకాయం గణనీయంగా దెబ్బతీస్తుంది. పిల్లల్లో అధిక బరువు, ఊబకాయానికి పలు అంశాలు కారణమవుతుంటాయి. చాలామందిలో ఒకటి కన్నా ఎక్కువ కారణాలూ కనిపిస్తుంటాయి. వీటిని గుర్తించి, పరిష్కరించటం మనందరి విధి.

ఆహార అలవాట్లు: ప్రస్తుతం పిల్లల ఆహార అలవాట్లు గణనీయంగా మారిపోయాయి. అధిక కేలరీలు, తక్కువ పోషకాలతో కూడిన పదార్థాలు.. ఎక్కువ చక్కెర గల ఆహార ఉత్పత్తుల వాడకం ఎక్కువైంది. ఇవన్నీ బరువు పెరిగేలా చేసేవే. పోషకాలు లేని జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, తీపి పానీయాలు దీన్ని మరింత ఎక్కువ చేస్తున్నాయి.

శ్రమ లేకపోవటం: ఇది ప్రధాన కారణం. ఒకప్పటిలా పిల్లలు ఇప్పుడు ఆరుబయట ఆడుకోవటం తగ్గింది. ఉదయం బడికి వెళ్లటం, ఇంటికి రాగానే హోం వర్క్, ట్యూషన్లు.. లేదంటే ఫోన్లతో గడపటం. శారీరక శ్రమ లేకపోతే కేలరీలు ఖర్చు కావటమూ తగ్గుతుంది. ఫలితంగా బరువూ పెరుగుతారు.

జన్యువులు: కొందరు పిల్లలు జన్యుపరంగానూ లావుగా ఉండొచ్చు. వీరిలో జీవక్రియల వేగం మందగించొచ్చు, కొవ్వు పోగుపడొచ్చు.

కుటుంబ జీవనశైలి: పెద్దవాళ్ల జీవనశైలీ పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఇంట్లో పెద్దవాళ్లను చూసే పిల్లలు నేర్చుకుంటారు. అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు, బద్ధకం పిల్లలకూ అబ్బుతాయి.

మానసిక అంశాలు: పెద్దవాళ్లు తమ పిల్లలను ఇతరులతో పోల్చి దెప్పి పొడవటం వంటివి తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురిచేస్తాయి. కొందరు భావోద్వేగాలను అణచుకోవటానికి అతిగానూ తినొచ్చు. ఇవన్నీ బరువు పెరగటానికి దోహదం చేస్తాయి.

పరిసరాల ప్రభావం: నివాస ప్రాంతంలో ఆరోగ్యకరమైన ఆహారం, ఆడుకోవటానికి తగినంత స్థలం అందుబాటులో లేకపోవటమూ పిల్లల బరువు మీద ప్రభావం చూపుతుంది.

నిద్రలేమి: టీవీలు, ఫోన్ల మోజులో ఎంతోమంది పిల్లలు రాత్రి పూట చాలాసేపటి వరకు మెలకువగా ఉండిపోతున్నారు. దీంతో ఒంట్లో హార్మోన్లు అస్తవ్యస్తమవుతాయి. ఆకలి పెరుగుతుంది. ఎక్కువెక్కువగా తినటం వల్ల బరువూ ఎక్కువవుతుంది.

వ్యాపార ప్రకటనలు: అనారోగ్యకరమైన ఆహారం, పానీయాల ప్రకటనలు పిల్లల తిండి అలవాట్ల మీద గణనీయమైన ప్రభావాన్నే చూపుతున్నాయి.

నివారించేదెలా?

పిల్లలు ఊబకాయం బారినపడకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. దీనికి ముందు నుంచే తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

పిల్లలు అది కావాలి, ఇది కావాలని మారాం చేయటం నిజమే అయినా ఆరోగ్యకరమైన ఆహారం తినేలా ప్రోత్సహించాలి. పండ్లు, కూరగాయలు, నిండు గింజ ధాన్యాలు, పాలు ఎక్కువగా తీసుకునేలా చూడాలి. మాంసాహారులైతే గుడ్లు, చేపలు, చికెన్ ఇవ్వొచ్చు. తీపి పానీయాలు, తవుడు పూర్తిగా తీసేసిన ధాన్యాలతో చేసిన పదార్థాలు పరిమితం చేయాలి. పళ్లెంలో అన్నం, చపాతీ, కూరలు ఎంత మోతాదులో ఉండాలో నేర్పించాలి. ఆకలిని గుర్తించి, దానికి తగినట్టుగా తినటం అలవాటు చేయాలి. వీలైనప్పుడల్లా కుటుంబ సభ్యులంతా కలిసి భోజనం చేయాలి. దీంతో పెద్దవాళ్లను చూసి పిల్లలు నేర్చుకుంటారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy